WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
బుధవారం, 01 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 121
పేజీలు: 08 | వెల: రూ.2:00



# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

## ఉగ్రవాదాన్ని అంతం చేస్తాం

- భారత బలగాలపై పూర్తి నమ్మకం
- సైన్యమే ప్లేస్, టైమ్ చూసి జవాబిస్తుంది
- ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ
- సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ
- భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం
- ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన
- ప్రధాని నివాసంలో మరోమారు అత్యున్నత సమావేశం
- హాజరైన రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ముగ్గురు సైన్యాధిపతులు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాత, ప్రతీకారం తీర్చుకోవడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మన ప్రతీకారం ఎలా ఉండాలి? దాని లక్ష్యాలు ఎలా ఉండాలి? దాని సమయం ఎలా ఉండాలి వంటి కార్యాచరణ నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ సాయుధ దళాలకు ఇస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.భారత సాయుధ దళాల వృత్తిపరమైన సామర్థ్యాలపై ప్రధాని మోదీ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ పద్ధతి, లక్ష్యం, సమయాన్ని నిర్ణయించే అధికారం సైన్యానికి ఇచ్చారు. సైన్యం సామర్థ్యాలపై ప్రధానమంత్రి పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి బలమైన ప్రతిస్పందన ఇవ్వాలనే భారతదేశం దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. సమావేశంలో, త్రివిధ దళాధిపతులు వారి కార్యాచరణ అంచనాలు, కార్యాచరణ ప్రణాళికలను ప్రధాని మోదీకి వివరించారు. ప్రధానమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం సైన్యానికి ఒక ముందస్తు అనుమతిగా, ప్రతీకారం తీర్చుకునే స్వేచ్ఛగా భావిస్తున్నారు**

న్యూఢిల్లీ,ఏప్రిల్29(సాక్ష్యం): ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు– కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్

మిగతా 2 లో..



## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు

అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్,ఏప్రిల్29(సాక్ష్యం): తెలంగాణ పదోతరగతి ఫలితాలను ప్రభుత్వం బుధవారం విడుదల చేయనుంది. మార్కుల మెమో ముద్రణపై క్లారిటీ రావడంతో నేడు ఫలితాలు విడుదలకు లైన్ క్లియర్ అయింది. దీంతో రేపు ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. 2024-25 విద్యాసంవత్సరానికి

మిగతా 2 లో..



## దోస్త్ నోటిఫికేషన్ విడుదలపై సందిగ్ధత

షెడ్యూల్‌పై వెలువడని ప్రకటన!!

హైదరాబాద్,ఏప్రిల్29(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ ఇంకా వెలువడలేదు. ఇంటర్ ఫలితాలు వచ్చి వారం రోజులు గడుస్తున్నా దోస్త్ షెడ్యూల్‌పై ఎలాంటి ప్రకటన వెలువడలేదు. దీంతో

మిగతా 2 లో..

## నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

**పహల్గామ్ ఘటన.. పరిణామాలపై చర్చ**

**భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్**

న్యూఢిల్లీ,ఏప్రిల్29(సాక్ష్యం): పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ పుల్వామా దాడిని ఖండించింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినేట్ చర్చించనుంది. అలాగే ఏదైనా ముఖ్య నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం

మిగతా 2 లో..

## కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

- ఇంటిలిజెన్స్ హెచ్చరికలు
- జిప్‌లైన్ ఆపరేటర్‌పై అనుమానాలు
- అతని వ్యవహార శైలి సెల్ఫీ వీడియోలో రికార్డు
- విచారణకు సమన్లు ఇచ్చిన ఎన్ఐఎ

న్యూఢిల్లీ,ఏప్రిల్29(సాక్ష్యం): జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత భద్రతా బలగాలు ఉగ్రవాదులను అంతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో



ఇంటెలిజన్స్ చేసిన ఓ హెచ్చరిక మరింత భయాందోళనకు గురి చేస్తోంది.పహల్‌గామ్ ఘటనను మరవక ముందే కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో 50 పర్యాటక ప్రదేశాలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది. దీంతో పబ్లిక్ మార్కులు, గార్డెన్లు ఇతర పర్యటక ప్రదేశాలు మూతబడ్డాయి. అయితే ఇవి మళ్లీ ఎప్పుడు తిరిగి తెరుచుకుంటాయనే విషయంలో స్పష్టత లేదు. ఇంటెలిజన్స్ నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో భద్రతను మరింత

మిగతా 2 లో..

# మిస్‌వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు

చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి

అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్29(సాక్ష్యం): మిస్ వరల్డ్ పోటీలను అ÷–యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు ..

మిగతా 3 లో..

## పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

**దేశ వ్యతిరేక శక్తులకోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న**

**పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు**

**పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి**



న్యూఢిల్లీ,ఏప్రిల్29(సాక్ష్యం): దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను

మిగతా 3 లో..

## కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

- కేంద్రం నివేదకను తప్పపట్టడం దుర్మార్గం
- సొంత నిర్ణయాలతో లక్షకోట్లు నీటిపాటుచేశారు
- అయినా సిగ్గూఎగ్గు లేకుండా మాట్లాడితే ఎలా?
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,ఏప్రిల్29(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. 'ఎన్‌డీఎస్ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక

మిగతా 3 లో..

## బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

- కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికలో అవినీతి ప్రస్తావన లేదు
- ఉత్తమ్ వ్యాఖ్యలను ఖండించిన మాజీమంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,ఏప్రిల్29(సాక్ష్యం): కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ రజతోత్సవ సభ, కేసీఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగామారిందని హరీశ్‌రావు ఆక్షేపించారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ



మిగతా 2 లో..

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్




**7నుండి నిరవధిక సమ్మెకు నిర్ణయం**

**సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన కార్మిక జేఏసీ**

హైదరాబాద్,ఏప్రిల్29(సాక్ష్యం): తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా సమ్మె సంబంధించిన పోస్టర్‌ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్పూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్ధం అయ్యింది. ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు.

మిగతా 2 లో..



# సంపాదకీయం

## పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి !

ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ది రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్చిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమాన వీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

మొదటిపేజీ తరువాయి..

అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

## నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

మొదటిపేజీ తరువాయి..

కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ- ఒకసారి భేటీ- అయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ పాక్ పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. మరోవైపు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు- భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు- తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు- తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన పాక్ ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీ-వల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్‌లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు- పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.

## కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

మొదటిపేజీ తరువాయి..

కట్టు-దిట్టం చేశారు. పెహల్‌గామ్ ఉగ్రదాడికి సంబంధించి ఓ కొత్త వీడియో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ వీడియో పలు అనుమానాలకు తావిస్తోంది. అహ్మదాబాద్‌కు చెందిన ఓ పర్యాటకుడు జిప్‌లైన్ పై రైడ్ చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అందులో ఉగ్రదాడికి సంబంధించిన దృశ్యాలు రికార్డయ్యాయి. జిప్‌లైన్‌పై ప్రయాణిస్తూ అతడు కేరింతలు కొడుతుండగా.. కింద ఉన్న పర్యాటకులు కేకలు వేస్తూ పరుగులు తీస్తున్న దృశ్యాలు అందులో నిక్షిప్తమయ్యాయి. అంతేకాదు తుపాకీ శబ్దాలు కూడా వినిపించాయి. ఈ రైడ్‌కు ముందు జిప్‌లైన్ ఆపరేటర్ వ్యవహార శైలిపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 'అల్లాహూ అక్బర్' అంటూ మూడుసార్లు జిప్‌లైన్ ఆపరేటర్ అనడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అతడిని విచారించేందుకు ఎన్ఐఏ సమన్లు జారిచేసినట్లు తెలుస్తోంది.మరోవైపు పెహల్‌గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరుల కోసం కశ్మీర్ లోయలో వేట కొనసాగుతోంది. గత వారం రోజులుగా కశ్మీర్ లోయను సైన్యం జల్లెడపడుతోంది. ఈ క్రమంలో ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి.

ఉగ్రవాదులు చైనా మెసేజింగ్ యాప్‌లను వాడినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ యాప్‌ల సాయంతోనే ఉగ్రవాదులు భారత సరిహద్దుకు ఆవల ఉన్నవారితో సమచారాన్ని పంచుకున్నాయని, ఆదేశాలు అందుకున్నాయని వివరించాయి. ఈ యాప్‌లను 2020లో గల్వాన్ ఘర్షణ అనంతరం భారత్ నిషేధించిందని పేర్కొన్నాయి. గల్వాన్ ఘర్షణ తర్వాత ఇండియా నిషేధం విధించిన చైనా మెసేజింగ్ యాప్స్‌లో వీచాట్, క్యాక్యూ ఇంటర్నేషనల్ వంటివి ఉన్నాయి.



## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి పదోతరగతి మార్కుల మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనను ఏప్రిల్ 8న పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి పంపించింది. ఈ మధ్యే దీన్ని ప్రభుత్వం అంగీకరించింది. దీంతో విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా జారీ చేసిన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు ఈ ఏడాది నుంచి పదోతరగతిలో గ్రేడింగ్ విధానాన్ని తీసివేయనున్నారు. పదోతరగతిలో సబ్జెక్టులవారీగా గ్రేడ్లతోపాటు క్యుములేటివ్ గ్రేడింగ్ పాయింట్ యావరేజ్(%జ+ూాూ%) ముద్రించే వాళ్లు. ఇప్పుడు కొత్త విధానం ప్రకారం మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇస్తారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఈ ఏడాది నుంచే ఇంటర్నల్స్ రద్దు చేయాలని భావించారు. కానీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యమైంది. అందుకే ఈ దఫా మాత్రం ఇటర్నల్స్ ఉంచారు. వచ్చే ఏడాది నుంచి వీటిని రద్దు చేయనున్నారు. ఈ ఏడాది పాస్ అయ్యే పదోతరగతి విద్యార్థులకు వచ్చే మార్క్‌షీట్‌లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు కనిపిస్తాయి. ఇప్పటి వరకు ఉన్న జీపీఏ కనిపించదు. సబ్జెక్టులవారీ వచ్చే మార్కులతోపాటు, ఇంటర్నల్ మార్క్‌లతో కలిపి మొత్తం మార్కులు, గ్రేడుగా పేర్కొంటారు. లాస్ట్‌లో విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? ముద్రిస్తారు. కో కరిక్యులర్ యాక్టివిటీస్‌లో గ్రేడ్లు ఇస్తారు.

## దోస్త్ నోటిఫికేషన్ విడుదలపై సందిగ్ధత

మొదటిపేజీ తరువాయి..

డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలపై సందిగ్ధత నెలకొంది. సాధారణంగా ఇంటర్ ఫలితాలు వెలువడిన మరుసటి రోజే డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దోస్త్ షెడ్యూల్ జారీ చేసేవారు. ఈసారి ఫలితాలు వచ్చి వారం రోజులైనా నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడుతుందో ఉన్నత విద్యామండలి చెప్పలేకపోతుంది. ఈసారి రెండు విడతల్లోనే దోస్త్ ద్వారా ప్రవేశాలు నిర్వహించి జూన్ 16 నుంచి తొలి సెమిస్టర్ తరగతులను ప్రారంభించాలని ప్లాన్ చేసింది. ఇంకా దోస్త్ ప్రకటన వెలువడక పోవడంతో అకగమిక్ ఇయర్ ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తుంది.ఈసారి దోస్త్‌లో బకెట్ విధానాన్ని తొలగించాలని కొద్దిరోజుల క్రితం ఉన్నతవిద్యామండలి కార్యాలయంలో జరిగిన యూనివర్సిటీ వీసీ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. అయితే ఆ నిర్ణయం తీసుకునే అధికారం ఉన్నత విద్యామండలికి గానీ వీసీలకు గానీ లేదు. దీంతో విద్యాశాఖ కస్సున లేచింది. తమకు సమాచారం ఇవ్వకుండా, తమ ఆమోదం లేకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే పది రోజుల క్రితం వీసీలతో సమావేశం నిర్వహించినా.. ఆ సమావేశానికి సంబంధించి తీర్మానాల కాపీ (మినిట్స్) ఇంతవరకు అందలేదు. దాంతో ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ జారీలో జాప్యం నెలకొంది.

ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్



మొదటిపేజీ తరువాయి..

ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కవాతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు- వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సు లను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టిసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.

# మరోమారు నగరంలో డ్రగ్స్ కలకలం

### రూ. 1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం

హైదరాబాద్,ఏప్రిల్29(సాక్ష్యం): డ్రగ్స్ యువత జీవితాలను చిత్తు చేస్తోంది. మాదకద్రవ్యాల కట్టడికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడడం లేదు. హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్, నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టు-బడ్డాయి. రూ. 1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. నగర అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు..హైదరాబాద్ నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్,నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని తెలిపారు. వినియోగదారులు పేడ్లర్లుగా మారుతున్నారన్నారు. నల్లకుంటలో దాడులు నిర్వహించి డ్రగ్ పేడ్లర్ హర్షవర్ధన్, సప్లయ్ కం పేడ్లర్ శ్రీనివాస రాహుల్ లోకల్ పేడ్లర్స్ అభిషేక్, దవల్ ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. డార్క్ వెబ్ ద్వారా పరిచయాలు పెంచుకుని పేడ్లర్ గా అభిషేక్ మారాడని వెల్లడించారు. హర్షవర్ధన్ ప్రధాన అంతర్రాష్ట్ర పెడ్లర్ అని తెలిపారు. 1380 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా( ఓజి కుష్), 44రాఉ బోల్ట్స్, 10వేల రూపాయలు క్యాష్, 6మొబైల్స్, 2ద్విచక్ర వాహనాలు, పార్కింగ్ మెటీ-రియల్స్ సీజ్ చేసామని తెలిపారు. మొత్తం పట్టు-బడ్డ డ్రగ్ వాల్యూ 1.40కోట్లు- ఉంటుందని వెల్లడించారు. స్నాప్ చాట్, వివిధ యాప్స్ ద్వారా డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్నారు. చదువుకున్న యువత ఎక్కువగా మత్తుపదార్థాలకు అలవాటు- పడుతున్నారు.. పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నాం.. పోలీసులు కంట్రోల్ చేస్తున్నారు.. నిందితుడు హర్షవర్ధన్ ఒక్కో రోజే 10లక్షలు, మిగతా రోజుల్లో లక్షల్లో ట్రాన్సక్షన్ యాప్ ద్వారా బదిలీ చేసాడు.. డిటిడిసి కొరియర్ ద్వారా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారు.. ఇందులో హవాలా ఆపరేటర్స్, క్రిఎ÷-టో కరెన్సీ ప్రమేయం ఉంది. నిందితుడు హర్షవర్ధన్ శ్రీవాస్తవ జబల్పూర్, మధ్యప్రదేశ్ లో ఉంటాడు.. డబ్బు అవసరమయ్యే వ్యాపారాన్ని ప్రారంభించాడు.. సులభంగా డబ్బు సంపాదించాలని టార్గెట్ పెట్టు-కున్నాడు.. ‌ష కమ్యూనిటీ- ద్వారా డ్రగ్‌ని ఎలా సేకరించాలి సరఫరా చేయాలో నేర్చుకున్నాడు అని సీపీ తెలిపారు.


**ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)
**రిజిస్టర్డ్ ఆఫీసు**: ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, బృందావన్ బిల్డింగ్, ప్లాట్ నం. 177, కలీనా, సి.ఎస్.టి రోడ్డు, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయి - 400 098.
**సిఐఎన్ నం**: L67120MH2008PLC181833
**బ్రాంచ్ ఆఫీస్**: హైదరాబాద్

L&T Finance

**స్వాధీన నోటీసు**
**[నిబంధన-8 (1)]**

దీనిలో ఈ కింద సంతకం చేసిన వ్యక్తి ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద, మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (అమలు) నిబంధనలు, 2002తో కలిపి చదవవలసిన (నిబంధన 3)తో పాటు సదరు చట్టంలోని సెక్షన్ 13 (2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, ఈ కింద జతచేసిన డిమాండు నోటీసులో పేర్కొన్న సొమ్మును డిమాండ్ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు, సదరు నోటీసు తేదీ నుంచి వాస్తవంగా తిరిగి చెల్లించే తేదీ వరకు అయ్యే తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో పాటు తిరిగిచెల్లించవలసిందిగా రుణగ్రహీతను/సహ-రుణగ్రహీతలను మరియు గ్యారంటార్లను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు. ఈ మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లు విఫలమైనందున, సదరు నిబంధనల్లోని నిబంధన 8తో కలిపి చదవవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ నోటీసులో ఈ కింద పేర్కొన్న ఆస్తిని ఈ కింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ ఈ ప్రకటన జారీచేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు, లభిస్తున్న సమయానికి సంబంధించి, సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13 ఉప-సెక్షన్ (8)లోని నిబంధనలను చదవవలసిందిగా రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ గ్యారంటార్లను కోరుతున్నాము.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల పేరు | తనఖాపెట్టిన ఆస్తుల వర్ణన | డిమాండు నోటీసు | | స్వాధీనం చేసుకున్న తేదీ మరియు రకం |
|---|---|---|---|---|---|
| | | | తేదీ | చెల్లించవలసిన మొత్తం (₹) | |
| H060520 10723024 704, H060520 10723024 704L | 1)శ్రీ బండా లక్ష్మి నరసింహారెడ్డి ఋణగ్రహీతగా మరియు 2) శ్రీమతి బండా కీర్తి సహ-ఋణగ్రహీత గా | నం. 27-64/20/2/1 కలిగి ఉన్న (పిటిఐఎన్ నం. (1170767233) పాత ఇంటి నం. 27-64/24) నివాస గృహం సంపూర్ణ స్థలం, దీనిలో 1300 చ.అ. ఆర్‌సిసి పై కప్పు (నేల అంతస్తు 650 చ.అ. మొదటి అంతస్తు 650 చ.అ.), ఇది ప్లాట్ నం. 24, సర్వే నం.లు 121 మరియు 122, దీని విస్తీర్ణం 235.80 చ. గజాలు లేదా 197.12. చ. మీటర్లు , ఇది బ్రహ్మ నగర్, నేరేడ్‌మెట్ పాత గ్రామం, గ్రేటర్ హైదరాబాద్ మునిస్పల్ కార్పొరేషన్ , మల్కాజిగిరి సర్కిల్, మేడ్‌చల్-మల్కాజిగిరి జిల్లాలో ఉన్నది, దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి<br>సరిహద్దులు: తూర్పు – పొరుగువారి భూమి; పశ్చిమం – ఇంటి నం. 25; ఉత్తరం – ప్లాట్ నం. 33; దక్షిణం – 20'0' వెడల్పు ఉన్న రోడ్డు | 10.02.2025 | రూ. 88,21,079.93/ (రూపాయలు ఎనభైఎనిమిది లక్షల ఇరవై ఒకటి వేల డెబ్బై తొమ్మిది రూపాయలు, పైసలు తొంభై మూడు మాత్రమే)ఇది 04-02-2025 నాడు ఉన్నది | 25.04.2025 నాడు లాంఛనంగా స్వాధీన పరచుకోబడినది. |
| H052162 60923055 553 / H052162 60923055 553L | 1.శ్రీ తరుణ్‌కుమార్ మేకల ఋణగ్రహీతగా | 136 ప్లాట్‌లో ఉన్న ఇల్లు సంపూర్ణంగా, (ఉత్తరం వైపు), విస్తీర్ణం 150 చ.గజాలు లేదా 125.4. చ.మీటర్లు, దీని నిర్మాణ స్థలం 1225 చ.అ, ఇది సర్వే నం. 577, 583 మరియు 584 నంబరులో నాగారం గ్రామం మరియు గ్రామపంచాయితి, కీసర మండలం, మేడ్చల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లో ఉన్నది , దీని సరిహద్దులు<br>సరిహద్దులు: తూర్పు – ప్లాట్ నం. 131; పశ్చిమం – 25' వెడల్పు ఉన్న రోడ్డు; ఉత్తరం – ప్లాట్ నం. 137; దక్షిణం – ప్లాట్ నం. 136 భాగం (దక్షిణం వైపు) | 10.02.2025 | రూ. 68,50,284.38/ (రూపాయలు అరవై ఎనిమిది లక్షల యాభై వేల రెండు వందల ఎనభై నాలుగు, పైసలు ముప్పై ఎనిమిది మాత్రమే) ఇది 04-02-2025 తేదీ నాడు ఉన్నది | 25.4.2025 నాడు లాంఛనంగా స్వాధీనం చేసుకోబడినది. |

ఈ స్థిరాస్తితో ఎలాంటి లావాదేవీలు జరపవద్దని మరియు ఎవరైనా లావాదేవీలు జరిపితే, డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని డిమాండ్ నోటీసు తేదీ నుంచి డబ్బు చెల్లించేంత వరకు వడ్డీ మరియు ఇతర చార్జీలను ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ చార్జ్ చేస్తుందని రుణగ్రహీతను/సహ-రుణగ్రహీతలను మరియు గ్యారంటార్లను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

**తేదీ**: 30.04.2025
**స్థలం**: హైదరాబాద్

సంతకంచేసినవారు
**అధీకృత అధికారి**
ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

## పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు-ంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు- పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు- తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ- నివేదిక రూపొందించింది.

## బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్‌రావు స్పందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.



జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టు-కుపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

# మిస్‌వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమిషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్డీఎస్ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు.

SBI
స్ట్రెస్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 2వ అంతస్తు
టిఎస్ఆర్‌టిసి కమ్యూటర్ అమినిటీ సెంటర్,
బస్ టర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్
Phone : 040-24651352 E-mail : sbi.05172@sbi.co.in

**చరాస్తుల అమ్మకానికి E-వేలం అమ్మకపు నోటీసు**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు హైపోథెకేట్ చేయబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన చరాస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ భౌతిక స్వాధీనాన్ని చేసుకోవడం జరిగిందని, **శ్రీ వినాయక అల్లాయ్ కాస్టింగ్ యజమాని: కర్రా మనీలా** నుండి రికవరీ కోసం **29.04.2025 నాటికి రూ.97,51,146/- (తొంభై ఏడు లక్షల యాభై ఒక్క వేల నూట నలభై ఆరు రూపాయలు మాత్రమే)** 30.04.2025 నుండి వడ్డీ మరియు చెల్లించాల్సిన ఇతర యాదృచ్ఛిక ఖర్చులు/ఛార్జీలతో సహా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రాబట్టుకునేందు కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ **13.05.2025న 'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా', 'ఉన్నది ఉన్నట్లుగా' 'ఏదయితే ఉందో అది'** ప్రాతిపదికన విక్రయించడం జరుగుతుందని ఇందుమూలంగా ప్రజలకు మరియు ముఖ్యంగా **రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి** నోటీసు ఇవ్వబడుతోంది. రిజర్వ్ ధర రూ. 19,00,000/- (రూపాయలు పంతొమ్మిది లక్షలు మాత్రమే) మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ.1,90,000/- (రూపాయలు ఒక లక్ష తొంభై వేలు మాత్రమే).

**తెలిసినంతవరకు చరాస్తి యొక్క ఎన్‌కంబ్రెన్స్ సంక్షిప్త వివరణ**

శ్రీ వినాయక అల్లాయ్ కాస్టింగ్స్, సై 337, షెడ్ నెం B2, IDA రాంపూర్, హనుమకొండ 506003 అద్దె ప్రాంగణంలో అందుబాటులో ఉన్న ఫోర్జింగ్ మరియు కాస్టింగ్ కోసం ఉపయోగించే ప్లాంట్ మరియు యంత్రాలు (GPS: 17.56'37"N, 79.27'47" E)

ప్రాపర్టీ ఐడి : **SBIN200068224617;** రిజర్వ్ ధర : రూ.**19,00,000/-;**
ఇఎండి అమౌంట్: రూ.**1,90,000/-** ఇఎండి చివరి తేది: **13.05.2025;**
వేలం తేది: **13.05.2025;** సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

ఈ-వేలం బ్యాంకు ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ **M/s SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్** ద్వారా వారి వెబ్ పోర్టల్ **https://baanknet.com**లో నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు **https://baanknet.com**లో అందించిన మార్గదర్శకాల ప్రకారం ఈ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని, సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌ను డిపాజిట్ చేయాలి. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను క్రియేట్ చేయడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌పై నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు **https://baanknet.com** వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అందించిన లింక్ **https://www.sbi.co.in/** మరియు వెబ్‌సైట్ **https:/baanknet.com**ను చూడండి, మరిన్ని వివరాల కోసం దయచేసి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదైనా పని దినంలో 12.05.2025 సాయంత్రం 5.00 గంటల ముందు కింది అధికారులను సంప్రదించండి. శ్రీ ఎస్ ప్రతీక్ యాదవ్, మేనేజర్, మొబైల్ నంబర్. 7981035599 శ్రీ టి.ఎం. జయరాముడు, చీఫ్ మేనేజర్, మొబైల్ నంబర్. 9494431902

**తేదీ: 29-04-2025**
**స్థలం: హైదరాబాద్**

**సం/- అధీకృత అధికారి,**
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**




## ఆదివాసి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం..

### ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 29,( సాక్ష్యం న్యూస్ ):
డు అందుబాటులో ఉంటామని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో ఆయనపాల్గొని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ





నివసించే మహిళలకు,చిన్న పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉ ంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించా లన్నారు. నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై లు కేశవ,కార్తీక్, స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## వైభవంగ ఎలకుర్తిలో పోచమ్మ, దుర్గమ్మ బోనాల ఉత్సవాలు

మెదక్, టేక్మాల్, 29 సాక్ష్యం న్యూస్ :
మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో ని ఎలకుర్తి గ్రామం లో మంగళవారం నాడు పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అలాగే దుర్గమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించారు. భక్తులు అత్యంత భక్తి భావాలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. బోనాలతో మహిళలు ఎలకుర్తి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా





ఊరేగింపుతో ర్యాలీగా, శివాసత్తుల విన్యాసాలతో ఒకరి వెంట ఒకరూ చూడ ముచ్చటగా బోనాలతో వచ్చి అమ్మవారికి సమర్పించారు. పోచమ్మ దేవాయలం చుట్టూ ఐదు ప్రదక్షణలు చేసి నైవేధ్యాలను అమ్మవారికి సమరించారు. అంతకు ముందు మొదటగా అమ్మవారికి కల్లు ఘటాన్ని సమర్పించారు . బోనాల ఉత్సవాలకు యువత డీజే సౌండ్ లతో స్టెప్పులేసి డ్యాన్స్ లు చేశారు. నేడు ( బుధవారం ) పోచమ్మ అమ్మవారి కి సాయంత్రం బండ్లు తిరుగుతాయని గ్రామం లోని పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, లక్ష్మ రెడ్డి, కందిపల్లి మానయ్య, లచ్చి రెడ్డి, మధు రెడ్డి, నరేందర్ రెడ్డి, మనోజ్ రెడ్డి,సందీప్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, మాధవ రెడ్డి, కృష్ణ రెడ్డి, కందిపల్లి కిరణ్, కందిపల్లి శ్రీశైలం, కందిపల్లి శ్రీను, కందిపల్లి వెంకట్ రాంలు, కందిపల్లి ఈశ్వరయ్య, పలువురు పాల్గొన్నారు.

## కొండరెడ్ల సమస్యలను తెలుసుకొని వారి అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టాలి: తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 29, సాక్ష్యం న్యూస్),
అడవిని నమ్ముకుని జీవించే కొండ రేడ్ల గిరిజన కుటుంబాలను అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా ఏమైనా అడ్డంకులు సృష్టిస్తే సంబంధిత ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకొని పోయి సమస్య



నెలకు ఒకసారి ఆ గ్రామాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని జిల్లా కలెక్టర్ , ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకొని వెళ్లి వారిని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌ లి,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
మంగళవారం దమ్మపేట మండలం పూసుకుంట గ్రామానికి వెళ్లే మార్గంలో రూ.నాలుగు కోట్ల 18 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన కల్వర్టులను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం పూసుకుంట గ్రామములో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో నివసించే కొండరేడ్ల గిరిజన గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక విద్యా ,వైద్యం , మౌలిక వసతుల కల్పనకు ఇబ్బందులు పడుతుండేవారన్నారు. వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని గత జనవరి మాసంలో ఫారెస్ట్ వారి అనుమతి తీసుకొని కల్వర్టుల నిర్మాణం కొరకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని, ఆ కలవర్టులను ప్రారంభించి వర్షాకాలంలో ఈ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. బీటీ రోడ్డు పనులను కూడా త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం , రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు పరిష్కరించుకోవాలన్నారు. అడవిని నమ్ముకొని జీవించే కొండరెడ్ల గిరిజనులు అటవీ ఫలాలు అమ్ముకొని జీవనోపాధి పెంపొందించుకోవడం వారి హక్కు అని వారిని అటవీక శాఖ అధికారులు ఎటువంటి ఇబ్బందులు పెట్టకూడదన్నారు. కొండరెడ్ల కుటుంబాల జీవనస్థితిగతులను అధ్యయనం చేసుకొని అధికారులు నిబద్ధతగా పనిచేయాలని, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూసి వారు పిల్లాపాపలతో సుఖమైన జీవితం గడపాలని, పిల్లలందరూ విద్యావంతులు అయ్యేలాగా చూడాలని, గిరిజన రైతులకు పామాయిల్ తోటల పెంపకం , హార్టికల్చర్ కు సంబంధించిన సలహాలు సూచనలు, వెదురు సాగు, రైతులు ఆదాయ వనరులు సమకూర్చుకునే సలహాలు ఇచ్చి వారు సంవత్సరానికి రెండు పంటలు పండించుకునేలా చూడాలని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ఉ మ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ముందడుగులో ఉందని, జిల్లాలో కావలసిన వనరులు ఎన్నో ఉ న్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొండ కోనల్లో నివసించే ఆదిమ గిరిజనుల సంక్షేమాన్ని ముఖ్యంగా విద్యా వైద్యం మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారుల సమన్వయంతో అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నామని, పేద కుటుంబాలకు సన్న బియ్యం, గిరిజన నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాస పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, చిన్నారులకు పౌష్టికారమైన ఆహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇప్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలకు బాలామృతం అందజేస్తున్నామన్నారు. గిరిజన కుటుంబాల ఆరోగ్యపరంగా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఈ గ్రామానికి రహదారి సౌకర్యం ఏర్పడినందున ఈ గ్రామంలోని గిరిజనులు అత్యవసర చికిత్సల కోసం ఆసుపత్రికి వెళ్లడానికి రెండు అంబులెన్సును ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. కొండరెడ్ల గిరిజనులు జీవనోపాధి పెంపొందించుకొని కుటుంబాలను పోషించుకోవడానికి గత సమావేశంలో దరఖాస్తులు చేసుకున్న కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల విలువగల టెంట్ హౌస్, మైక్ సిస్టం తుమ్మల నారాయణమ్మ, యాట్ల కాంతారెడ్డి కుటుంబాలకు మరియు తేనెను సేకరించి అమ్ముకోవడానికి రూ. 45 వేల విలువగల తేనే తయారీ బాక్సులు ఐదుగురికి 9 బాక్సుల చొప్పున అందించి వారికి తేనె సేకరణ గురించి శిక్షణ మరియు బ్యాంబో క్రాఫ్ట్ తయారీ శిక్షణ ఉ త్సాహవంతులైన యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ శిక్షణ తీసుకున్న కొండరెడ్ల యువకులకు సంబంధిత పోలీస్ అధికారులు ఆర్టీవో తో మాట్లాడి వారికి డ్రైవింగ్ లైసెన్సులు అందేలా చూడాలని, భారతదేశంలో ఎక్కడా లభించని ఖనిజాలు కొత్తగూడెం జిల్లాలో దొరుకుతున్నాయని, గిరిజన యువతి యువకులు కొత్తగూడెంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ద్వారా మంచి ప్రావీణ్యం పొంది భూగర్భ జలాలలో ఉన్న ఖనిజాలను కనుగొనే విధంగా నైపుణ్యాన్ని పెంచుకొని వేరే దేశాలకు మన పేరు వ్యాప్తి చెందేలా చూడాలన్నారు. గిరిజన రైతులకు మేలు జరగాలంటే భూగర్భ జలాలు పెంపొందించుకుంటే మన భూములు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ రూ. 250 కోట్ల వ్యయంతో మోడల్ రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణానికి సీఎం ఒప్పుకున్నందున 25 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం ఉందని ఆ భూమిని సేకరించి మోడల్ రెసిడెన్షియల్ కళాశాల శంకుస్థాపన త్వరలో ప్రారంభిస్తామన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ కొండరెడ్ల కుటుంబాల సంక్షేమం కోసం పూసుకుంట గ్రామంలోని గిరిజన రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలు 12 మంది రైతులకు అందించామని, ఐటీడీఏ ద్వారా కరెంటు, మోటార్లు పదిమందికి అందించి, పంటల రక్షణకు కంచె ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయిల్ ఫామ్ తోటలు పెరగగానే అంతర్ పంటలుగా కూరగాయల మొక్కలు, మునగ చెట్లు వేసుకునేలా సలహాలు సూచనలు అందించడం జరిగిందన్నారు. ఈ







గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నడపబడుతున్న పాఠశాలలో ఇద్దరు టీచర్లను నియమించి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని, రాజీవ్ యువ వికాస పథకానికి 19 మంది యువకులు దరఖాస్తులు చేసుకున్నారని, ఈ దరఖాస్తులు వ్యవసాయానికి సంబంధించి మరియు కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు కొరకు ఉన్నందున వారికి తప్పనిసరిగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని, మహిళా సంఘాలకు తేనె పెంపకం శిక్షణ, వెదురుతో తయారు చేసే కళాఖండాల శిక్షణ అందిస్తామని, కొండరెడ్ల అభ్యున్నతికి ఐటీడీఏ తరఫున సహకారం అందించడానికి సంబంధిత అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని వారు అన్నారు. అనంతరం టెంట్ హౌస్, సౌండ్ సిస్టం సామాగ్రి, తేనె సేకరించే బాక్సులను మంత్రి లబ్ధిదారులకు అందించారు.
ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ శర్మ, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవో మధుసూదన్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, డిపిఓ చంద్రమౌళి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలరావు, ఎస్సీ ఎన్పీడీసీఎల్ రమేష్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వో రామలక్ష్మి, మిషన్ భగీరథ ఈ ఈ నళిని, పి ఆర్ డి ఈ చంద్రమౌళి, ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి నరేష్, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎస్ ఓ ఉదయ భాస్కర్, జేడీఎం హరికృష్ణ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

### బీజేపీ కుట్రలను తరిమికొట్టాలి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

ఏటూరు నాగారం
ఏప్రిల్ 29(సాక్ష్యం న్యూస్ :
ఏటూరు నాగారం ఏజెన్సీ గ్రామీణ





ప్రాంతాలలో గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి కుట్రలను తిప్పికొట్టాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. ఏఐసీసీ, మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు జై బాపు, జై భీమ్, జై సాంవిధాన్ రాజ్యాంగం పరిరక్షణ యాత్ర ప్రచారాన్ని చేపట్టి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఆవిష్కర చేపట్టిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంపూర్, ముళ్లకట్ట, శంకరాజుపల్లి, రోహీర్, అల్లంవారి ఘనపురం, వీరపూర్,చల్పాక, బాణాజీబంధం, ఎలిశెటిపల్లి, పోలకమ్మా వాగు గ్రామాలలో వందలాది బైక్ లతో ర్యాలీ డా.బి ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి ర్యాలీ ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు జై బాపు, జైభీమ్, జై సాంవిధాన్ కార్యక్రమ మండల ఇంచార్జి పూజారి సురేంద్ర బాబు ముఖ్య అతిధులుగా విచ్చేసినారు బీజేపీ కుట్రలను తరిమికొడదాం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,మండల ఇంచార్జి సురేంద్ర బాబు ,మండల అధ్యక్షులు చిటమట రఘు, మాజీ జడ్పీటీసీ గాంధీ,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉ ందన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, నరసింహారావు.వసంత శ్రీనివాస్. లక్కీ.గంపల శివకుమార్ . శ్రీనివాస్. కిరణ్.రామ్ లాల్. మధు . రమేష్ పోచయ్య.నాగరాజు.హనుమంత్.రాంబా బు.ముతీశ్. రాధిక భాగ్య.ఉ దయ్.రామ.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రైతుల భూములకు రక్షణ కవచం

### పాయం, కలెక్టర్, ఆర్డిఓ...

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 29,( సాక్ష్యం న్యూస్ ),
భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం అని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్



జితేష్ వి పాటిల్, భద్రాచలం ఆర్డీవో దామోదర్ అన్నారు. మంగళవారం బూర్గంపహా డు మండల కేంద్రం రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రైతులకు పలు అంశాలను వివరించారు. భూ భారతి ద్వారా రైతుల భూములు సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాపులతో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇస్తారన్నారు. దీని వల్ల భూములు కబ్జా చేయడానికి అవకాశం ఉండదని రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ



భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు. లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. అనంతరం వారిని బూర్గంపహాడు తహసిల్దార్ ముజాహిద్ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీవో తాతారావు, ఎంపిడిఓ, ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, రైతులు, కార్యకర్తలు ,తదితరులు , పాల్గొన్నారు.

## దేశభక్తి నైతిక మరియు ఆధ్యాత్మిక విలువలు నేర్పించడానికి సమ్మర్ క్యాంపు ఉపయోగపడింది

### న్యాయవాది, విశ్రాంత మండల విద్యాధికారి అంజయ్య

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా పట్టణంలోని బ్రహ్మకుమారి సంస్థ వారు ఐదు రోజుల సమ్మర్ క్యాంప్ ముగిసింది. ఈ నెల 25 నుండి 29 వరకు సమ్మర్ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. దేశభక్తి ఆధ్యాత్మిక విలువలు నేర్పించడానికి ఐదు రోజుల సమ్మర్ క్యాంపు ఉపయోగపడిందని బ్రహ్మకుమారి సంస్థ సభ్యురాలు బికే అన్నపూర్ణ తెలిపారు. విద్యార్థులకు మెడిటేషన్, డాన్స్, కంటి పరీక్షలు, ఫైర్ ఫైటింగ్ పలు అంశాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు








బహుమతులు అందజేశారు. విద్యార్థులు వేసవి శిబిరంలో నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని కొత్లపూర్ జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. ప్రస్తుతం సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా విధానం ఉండాలని సంగారెడ్డి జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి తెలిపారు. బాల్యం నుండి ఇతరులకు సహాయం చేయడం సమాజాన్ని అర్థం చేసుకోవడం వారికి ఉపయోగపడే విధంగా శిక్షణను బాల్య దశ నుండే అలవర్చుకోవాలని న్యాయవాది మరియు విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు. హైదరాబాద్ ఐఐటి నిర్వహిస్తున్న పలు సమాజ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఐఐటి శిక్షకుడు అవినాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బికే రాధిక, బి కే జగదీశ్వర్, బి కే రాజేశ్వరిబి కే రాజవర్ధన్ బి కే సంతోష్ పాల్గొన్నారు .

## మే 4న జరగనున్న నీట్ పరీక్షకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 29 ఏప్రిల్:
మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ తో పాటు రెవిన్యూ, పోస్టల్, ఎలక్ట్రిసిటీ, పోలీస్ విద్యా, వైద్య శాఖ అధికారులు, పలువురు ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, మెదక్ జిల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నీట్ పరీక్ష సెంటర్ కేటాయించడం జరిగిందని 487 మంది పరీక్షకు హాజరవుతారని తెలిపారు. మే 4వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు



తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, నిరంతర విద్యుత్, శానిటేషన్, తరగతి గదుల శుభ్రత, బెంచీలు, బస్ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలన్నీ ఈ నెల 30వ తేదీ లోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, యూజీసీ-నీట్ సిటీ కోఆర్డినేటర్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ కే హుస్సేన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ,డీఎస్పీ ప్రసన్నకుమార్ ఇతర అధికారులు, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు.

## యువకులతో కలిసి క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో మంగళవారం రోజున నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరిహాజరయ్యారు. ఈసందర్భంగా టోర్నమెంట్ లో ఫైనల్ కు చేరిన జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు, స్థానిక నాయకులు కోరగా ఎమ్మెల్యే గారు క్రికెట్ ఆడారు. బ్యాట్ పట్టుకొని క్రిజ్ లోకి వచ్చి యువకుని బౌలింగ్ లో బౌండ్రి బాది అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. ఏడు పదుల వయసు దాటినా ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. దింతో అక్కడ ఉన్న క్రీడాకారులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ది రెండు నాల్కల దోరణి

### టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు సాయిబాబా

హైదరాబాద్, ఏప్రిల్ 29, సాక్ష్యం న్యూస్ :
బిఆర్ఎస్ రజితోత్సవ సభలో ఆ పార్టీ అధినేత కెసిఆర్ మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు తెలంగాణ అనే పదాన్ని



నిషేధించారని వ్యాఖ్యానించడం కెసిఆర్ రెండు నాల్కల దోరణికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. మంగళవారం నగర టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ... చంద్రబాబు తెలంగాణకు అనుకూలంగా లెటర్ ఇస్తే చంద్రబాబు ఇంట్లో నౌఖరుగా పడి ఉంటామని అన్న కేసీఆర్, ఆయన అల్లుడు, కొడుకు, కూతురు మాట్లాడిన విషయం మర్చిపోవద్దని అన్నారు. చంద్రబాబు నాయుడు తెలంగాణ ప్రజల మనోభావాలను గుర్తించే లెటర్ ఇచ్చారని సాయిబాబా గుర్తు చేశారు. హుందాగా ప్రవర్తించాలని, "ఏరు దాటే వరకు ఓడ మల్లన్న - ఏరు దాటాక బోడి మల్లన్న" చందంగా వ్యవహరించొద్దని, విషయ పరిజ్ఞానంతో మాట్లాడాలని సూచించారు. ఇష్టమొచ్చినటలు మాట్లాడితే నమ్మడానికి తెలంగాణ ప్రజలేమీ అమాయకులు కారని అన్నారు. తెలుగుదేశాన్ని ప్రత్యక్షంగా ఎదుర్కొనే దమ్ములేక, ఆంధ్రపార్టీ, ఆంధ్రపార్టీ అని అబాసుపాలు చేసి అధికారం చేజిక్కించుకున్నావని కెసిఆర్ పై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ హైదరాబాదు నగరం నడిబొడ్డున ఆవిర్భవించిందన్నారు. ఆవిర్భంచిన నాటి నుండి గత నలభై ఐదు సంవత్సరాలుగా తెలుగుదేశం అప్రతిహతంగా ప్రజల కోసం పోరాడుతోందని, అభివృద్ధి సంక్షేమం ఎక్కడుంటుందో తెలుగుదేశం అక్కడ ఉంటుందని అన్నారు. కేవలం వాపును చూసి బలుపు అనుకోవద్దని అన్నారు. సభకు ప్రజల నుండి స్వచ్ఛందంగా వచ్చిన స్పందన కాదని... నిజంగా నీకు ప్రజల్లో అంతా బలమే ఉంటే గత ఎన్నికల్లో ఓటమిపాలు అయ్యేవాడివి కాదన్నారు. నువ్వు చేసిన దౌర్భాగ్యమైన పనుల వల్లే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. చంద్రబాబు నాయుడు తెలంగాణ పదాన్ని నిషేధించారని మాట్లాడే నువ్వు, చంద్రబాబు ఇచ్చిన లేఖ వల్లే తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమమయ్యిందని ఉన్నారు. మీ లాంటి వాళ్లు మంత్రులు, ముఖ్యమంత్రులు అయ్యారంటే చంద్రబాబు నాయుడు, ఎన్టి రామారావు పెట్టిన బిక్ష అని... కేసీఆర్, బిఆర్ఎస్ శ్రేణులు గుర్తించుకోవాలన్నారు. మీ పార్టీ పేరు టిఆర్ఎస్సా ? బిఆర్ఎస్సా ? ముందు నిర్ణయించుకోవాలని, ఒకడు టిఆర్ఎస్ అని, మరొకడు బిఆర్ఎస్ అని అయోమయంలో ఉన్నారన్నారు. టిఆర్ఎస్ కాదు, బిఆర్ఎస్ కాదు. ప్రజలు ఎప్పుడో మీకు విఆర్ఎస్ కట్ట బెట్టారని, వాలంటరీ రిటైర్డ్‌మెంట్ ఇచ్చి ప్రజలే ఇంట్లో కూర్చోబెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, టిడిపి నాయకులు ఎస్.ప్రకాష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు పరిష్కారం

### ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (సాక్ష్యంన్యూస్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత



ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు మంగళవారం, దంతాలపల్లి మండల కేంద్రం శ్రీ సాయి బాలాజీ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు గా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మాట్లాడుతూ నూతన భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని, రైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణా మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, మరిపెడకు వంద పడకల ఆస్పత్రి, డోర్నకల్ నియోజకవర్గంలో కోటి 50 లక్షలతో ఆస్పత్రులు,అంతర్గత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వడ్డీ లేని రుణాల కింద కేవలం దంతాలపల్లి అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు, రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ ద్వారా వారి దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్‌హాచేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది. గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు, ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించిందన్నారు,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, మాట్లాడుతూ గత ధరణి పోర్టల్, నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు, మొదటి దశలో మహబూబాబాద్ జిల్లాలో దంతాలపల్లి మండలం భూభారతి చట్టం అమలు పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక అయినందున ఆదిశగా చర్యలు తీసుకుంటామన్నారు, ఈ రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ. నరసింహమూర్తి, డిఏఓ విజయనిర్మల, స్థానిక తహసిల్దార్ ఉప్పుల సునీల్ రెడ్డి,ఎంపిడిఓ వివేక్ రామ్, ఏఎంసి చైర్మెన్ బట్టు నాయక్, పిఏసిఎస్సీ చైర్మెన్ రామ్మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





ఎలకుర్తి గ్రామ దేవత పోచమ్మ అమ్మవారికి కల్లు ఘటంతో గుడి చెట్టు ప్రదక్షిణ చేస్తున్న దృశ్యం.

- సాక్ష్యం న్యూస్, టేక్మాల్

## హుండీ లెక్కలలో వచ్చిన బంగారం, వెండి వస్తువుల లెక్కలు చూపని అధికారుల పై చర్య తీసుకోవాలి

### జాదవ్ రమేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, మాకుల తండా లో ఉన్న మ్యారామ యాడీ గుడి దగ్గర లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో మీడియా సమావేశం నిర్వహించారు అనంతరం విలేకరుల సమావేశంలో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ మాట్లాడుతూ 26 ఏప్రిల్ 2025 న జరిగిన లంబాడీల మాకుల ఆత్మ గౌరవ సదస్సు గురించి తప్పుడు సమాచారం ఇస్తూ ఆ రోజు ముఖ్య అతిథిగా వచ్చిన మేధావి ప్రొఫెసర్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ , అలాగే విశిష్ట అతిథి గా వచ్చిన కాస్నా నాయక్ లను, అలాగే జాతి ప్రజలను కించ పరుస్తూ, భవసంగ్ మహారాజ్,




మ్యారామ యాడీ లను కించ పరుస్తూ మీడియా సమావేశం పెట్టీ, పార్టీ నాయకుల తో కూర్చొని కించ పరిచి మాట్లాడిన ఆలయ అధికారులు, పూజారుల పైన చర్య తీసుకోవాలని జాదవ్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. అలాగే చరిత్రను వక్రీకరించి కాకతీయుల నాటి గుడి అని చెప్పడం హాస్యాస్పదం అని చెప్పడం జరిగింది, కాకతీయుల కాలం క్రీ శ 750 నుండి 1325 వరకు అని గుర్తించుకోవాలని కోరారు, అలాగే కాకతీయులు శైవ భక్తులు అని , వారు శైవ మత వ్యాప్తి కోసం గుడులు కట్టారు అని తెలియ చేసారు, అలాగే ఇక్కడ ఉన్న మాకుల క్షేత్రం వైష్ణవ క్షేత్రం అని తెలియ చేసారు. ఇక్కడ భవసంగ్ మహారాజ్ బాలాజీ భక్తుడు అని తెలియ చేసారు. భవసంగ్ మహారాజ్ కోసం అలాగే మ్యారామ యాడీ కోసం మాత్రమే లంబాడీలు వస్తారు అని తెలియ చేసారు. కానీ ఇక్కడ భవసంగ్ మహారాజ్ లేడు మ్యారామా యాడీ లేదు అని కించపరిచి మాట్లాడిన ఆలయ పూజారి పై చర్యలు తీసుకోవాలి అని, అలాగే చరిత్రను వక్రీకరించి న వారి పై చర్యలు తీసుకోవాలి. హుండీ లెక్కలలో వచ్చిన ఆభరణాల గురించి ఎలాంటి సమాచారం లేనందున అది అడగని ప్రయత్నం చేసినందుకు దాడి కి ఉసికోల్పిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్య క్రమం లో జిల్లా గిరిజన మోర్చ నాయకులు భూక్యా సుధాకర్ నాయక్, లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర యువజన నాయకులు భూక్యా గోపి నాయక్, పూజారుల సంఘం జిల్లా నాయకులు రాజు సాధ్ , సేవాలాల్ మహారాజ్ పూజారి ఠాగూర్ సాద్, బుడియా బాపు పూజారి సీతారాం నాయక్, అర్జున్ స్వామి లు, యువజన నాయకులు సుమన్ నాయక్ బానోత్, ఉజ్వల్ నాయక్ తదితరుకు పాల్గొనారు

## స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ద్వారా గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (సాక్ష్యం న్యూస్):
స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ద్వారా గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు, జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ద్వారా మంజూరైన పథకాలను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం స్వచ్ఛత సంరక్షణ పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించడం శ్రేష్ఠ భారత్ మిషన్ ద్వారా గ్రామీణ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, రైతు వేదికలు, గ్రామ పంచాయతీ భవనాలలో, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో వారి సౌకర్యార్థం స్త్రీ, పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు, రహిత గ్రామాలుగా వ్యర్థాల నిర్వహణ క్రమబద్ధీకరణ అంశాలు, సెగ్రిగేషన్చేయాలన్నారు, గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిలవకుండా చర్యలు



తీసుకోవడం, డంపింగ్ యార్డ్ నిర్వహణ, వ్యక్తి గత మరుగుదొడ్లు కమ్యూనిటీ మరుగుదొడ్లు, నిర్మించాలని, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు, జిల్లాకు కేటాయించిన స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఏ ఓ విజయనిర్మల, డిఇఓ రవీందర్ రెడ్డి, డిపిఓ హరిప్రసాద్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి, డి డి గ్రౌండ్ వాటర్ సురేష్, స్వచ్ఛభారత్ ఎస్బిఎంలు శ్రీమాన్, రవికుమార్, మిషన్ భగీరథ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

### మోడీ పర్యటించేప్రాంతాలను పరిశీలంచిన ఎస్పీ

అమరావతి,ఏప్రిల్29(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రాబోతున్న వేళ ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. మే 2వ తేదీన ఏపీ రాజధాని అమరావతి పనులకు భారత ప్రధాని శంకుస్థాపన చేయబోతున్నారు .. మోడీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏపీ ప్రభుత్వం.. ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది.. మంత్రులు, అధికారులతో కమిటీలు వేసి.. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు.. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రతీరోజూ.. ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహిస్తూ ఆరా తీస్తున్నారు.. ఇక, ప్రధాని పర్యటనకు మూడు రోజుల ముందే ఎస్పీజీ రంగంలోకి దిగింది.. అమరావతి చేరుకున్న ప్రధాని మోడీ భద్రతా దళం.. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించే ప్రాంతాలను పరిశీలించి.. మోడీ టూర్ సాగే రూట్లలో ప్రయాణిస్తూ.. ప్రత్యేకంగా పరిశీలించింది.. హెలిప్యాడ్, సభా వేదిక మార్గం, సభా వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించింది.. భద్రతా ఏర్పాట్లను ఎస్పజకి స్థానిక అధికారులు వివరించారు. ప్రధాని మోడీ అమరావతి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే ఖరారు అయ్యింది.. ప్రధాని మోడీ టూర్‌కు సంబంధించిన షెడ్యూల్ అధికారికంగా ఏపీ ప్రభుత్వానికి అందింది.. రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభంతో పాటు– పలు ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్న విషయం విదితమే కాగా.. మే 2వ తేదీన తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12.40 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 2.50 గంటలకు మోడీ గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు .. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో అమరావతికి చేరుకోనున్నారు. ఏపీ సచివాలయం ఎదురుగా ఉన్న హెలిప్యాడ్ నుంచి 3.30 గంటలకు వేదిక వద్దకు చేరుకుంటారు.. ఇక, అప్పటి నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కాబోతున్నారు.. మొత్తంగా ప్రధాని మోడీ అమరావతి పర్యటన గంట 15 నిమిషాల పాటు– సాగనుంది.. ఆ తర్వాత హెలికాప్టర్‌లో గన్నవరం ఎయిర్‌పోర్ట్ చేరుకుని.. అక్కడి నుంచి సాయంత్రం 5.20 గంటలకు ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు.

## అమరావతిలో ప్రధాని పర్యటన

### ఏర్పాట్లపై పోలీసులతో హోంమంత్రి ఆరా

అమరావతి,ఏప్రిల్29(సాక్ష్యం): అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి మే 2న ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. ప్రధాని రాక సందర్భంగా ఏపీ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు– చేస్తోంది.

ప్రధాని సభ జరిగే ప్రాంతాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించగా.. తాజాగా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని పర్యటన దృష్ట్యా కట్టు–దిట్టమైన భద్రత ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధాని రాక సందర్భంగా 6 వేల మందితో భద్రత ఏర్పాటు–చేసినట్లు మంత్రి అనిత చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజా వేదిక కూల్చివేత నుంచి విధ్వంస పాలన చేశారు. కానీ సీఎం చంద్రబాబు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. అమరావతి కోసం రైతులు ఎన్నో త్యాగాలు చేశారు. అమరావతి కోసం గతంలో బస్ యాత్ర చేస్తే రాళ్ళ దాడి చేశారు. అమరావతిని మళ్లీ ప్రారంభించడం వెనక ఎంతో ఆవేదన శ్రమ ఉన్నాయి. రైతుల న్యాయ పోరాటం సహా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ గార్ల కృషి వల్ల అమరావతి పనులు రీ లాంచ్ అవుతున్నాయి. ఏపీలో ఒక పండగ వాతావరణంలో రాజధాని రీ లాంచ్ కార్యక్రమం జరుగుతోంది' అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

## కృష్ణారెడ్డి పట్టుదలకు హ్యాట్సాఫ్

### చంద్రబాబు ప్రశంసలు

అమరావతి,ఏప్రిల్29(సాక్ష్యం): కానిస్టేబుల్ ఉదయ కృష్ణారెడ్డి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఆల్ ఇండియా 350 ర్యాంక్ సాధించిన సంగతి తెలిసిందే. ఆయన ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. ఉదయ కృష్ణారెడ్డి సక్సెస్ స్టోరీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఉదయ కృష్ణారెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు. ' కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్‌గా ఎదిగిన ఉదయ కృష్ణారెడ్డి ప్రయాణం.. ధైర్యం, నిరంతర కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తోంది. సాధించాలనే పట్టు–దల ప్రతీ అడ్డంకిని బద్దలు కొడుతుంది. కొత్త చరిత్రను రాస్తుంది. భవిష్యత్తు పట్టు– వదలకుండా పని చేసే వారిదే ' అని పేర్కొన్నారు.

## తిరుపతి మంగళంలో దారుణం

### భవనంపై నుంచి పడి ముగ్గురు కార్మికుల దుర్మరణం

తిరుపతి,ఏప్రిల్29(సాక్ష్యం): నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి ప్రమాదవశాత్తూ పడి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన మంగళవారం తిరుపతి జిల్లాలో జరిగింది. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ హెచ్ఐజి ఫ్లాట్ నెంబర్ 63 లో 5 అంతస్తుల భవన నిర్మాణం జరుగుతుంది. భవన యజమాని అండాలయ్య జిపిఎస్ జీ ప్లస్ 3 కి అనుమతి తీసుకొని 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఉదయం నలుగురు మేస్త్రీలు భవనం 5వ అంతస్తు గోడకు పూత పని చేయడానికి వేసుకున్న బెడ్ కర్ర విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు కిందికి పడిపోయి మరణించారు.

విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ డిఎస్పి, ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అర్బన్ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, సిఐ సునీల్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చనిపోయిన ముగ్గురు కార్మికులు ఒంగోలుకు చెందిన వసంత్ (40), ఒంగోలు శీను (38), పెళ్ళకూరు మండలం, అక్క గారి పేట గ్రామం కు చెందిన బోటతొట్టి శ్రీనివాసులు (38) గా గుర్తించారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి కిందపడిన కార్మికులను పరిశీలించి వారు మృతి చెందినట్లు–గా నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు శుభవార్త

### సర్వీసును ఏడాది పొడిగించిన ప్రభుత్వం

అమరావతి,ఏప్రిల్29(సాక్ష్యం): కాంట్రాక్ట్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో, జిల్లాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలు ఏడాదిపాటు– పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.. ఈ ఏడాది మార్చి 31వ తేదీతో కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవా కాలం ముగిసిపోగా.. వారి సేవలను 2026 ఏడాది మార్చి 30వ తేదీ వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.. అయితే, ఆర్థిక శాఖ అనుమతితో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే సేవల పొడిగింపు వర్తిస్తుందని ఉత్తర్వులు జారీ చేశారు ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయుష్ కుమార్.. ఇక, కొత్తగా కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకానికి ఆర్థిక శాఖ ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. కాగా, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలతో పాటు– .. జిల్లాల్లో వందలాది మంద్రి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న విషయం విదితమే..

# చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

**చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు**

**జిల్లా పార్టీలో మీరే సర్వస్వం..గెలుపు బాధ్యతా మీదే**

**పార్టీ జిల్లా అధ్యక్షులతో భేటీలో జగన్ దిశానిర్దేశం**

అమరావతి,ఏప్రిల్29
జిల్లాల్లో మీరే సర్వం.. మీరే పార్టీ.. పార్టీయే మీరు.. అని వైకాపా అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ అన్నారు.అంతే కాదు జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత కూడా మీదే అంటూ జిల్లా అధ్యక్షులపై కీలక బాధ్యతలు మోపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన జగన్.. పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ.. కీలక సూచనలు చేశారు.. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.. రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోంది.. చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు.. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే.. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది.. మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు.. అయితే, రైతుల తరఫున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది.. ఆ మేరకు జిల్లాల్లో రైతులకు అండగా ఉండాలి.. రైతుల డిమాండ్లపై పోరాటం చేయాలి. వీటిని ప్రజల్లోకి బాగా తీసుకువెళ్లాలి అని సూచించారు.. సాధారణంగా రెండు, మూడు సంవత్సరాలు అయితే కానీ..



ప్రభుత్వంపై వ్యతిరేకత బయటకు కనిపించదు.. కానీ, ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంమీద వ్యతిరేకత తీవ్రంగా వచ్చిందన్నారు వైఎస్ జగన్.. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ– నిర్మాణం పూర్తిచేయాలి.. దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉ ంటు–ంది. అందరం కలిసికట్టు–గా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.. జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీది.. ప్రజా సంబంధిత అంశాల్లో ఒకరి ఆదేశాల కోసం మీరు ఎదురు చూడొద్దు.. మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలని స్పష్టం చేశారు.. నియోజకవర్గ ఇన్‌ఛార్జితో కలిసి మొదట కదలాల్సిందే మీరే.. ప్రజలకు అండగా మీరు చేస్తున్న కార్యక్రమాల వల్ల అది రాష్ట్రస్థాయి దృష్టిని ఆకర్షిస్తుంది. దీని ద్వారానే మీ పనితీరు బయటపడుతోందన్నారు జగన్.. ఇక, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ మన్ననలు పొందాల్సిన బాధ్యత మీదన్నారు జగన్.. సమాజంలో గొంతులేని వారికి బాసటగా నిలిచేది వైసీపీయే.. ప్రతి సమస్యలోనూ బాధితులకు తోడుగా నిలిచేది వైసీపీయేనన్న జగన్.. మే నెలలోపు మండల కమిటీ–లు పూర్తిచేయాలి.. జూన్–జులైల్లో గ్రామస్థాయి, మున్సిపాల్టీలల్లో డివిజన్ కమిటీ–లు పూర్తిచేయాలి.. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులో బూత్ కమిటీ–లు ఏర్పాటు–కావాలి.. జిల్లా స్థాయి నుంచి పార్టీని గ్రామస్థాయి వరకూ తీసుకువెళ్లే బాధ్యతల్లో మీరు ఉన్నారని తెలిపారు.. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగాలి... జిల్లా అధ్యక్షుల పాత్ర పార్టీలో చాలా కీలకమైనదని.. మీమీ జిల్లాల్లో పార్టీ మీద మీకు పట్టు– ఉండాలన్నారు.. పార్టీ బలోపేతం కోసం గట్టిగా కృషిగా చేయాలి. బాధ్యతల నుంచే అధికారం వస్తుంది. జిల్లాల్లో మీరే సర్వం.. మీరే పార్టీ.. పార్టీయే మీరు. జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత మీదే.. అదే తలంపుతో పార్టీని నడపాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో గెలిపించే బాధ్యత మీది.. అది మీ ప్రధాన బాధ్యత.. దీనికోసం ఏం చేయాలన్నదానిపై మీరు గట్టిగా పనిచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ప్రతి కమిటీ బలంగా ఉండాలి. ఏదైనా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పనితీరు బాగోలేకపోతే పిలిచి చెప్పగలగాలి. అప్పటికీ పనితీరు బాగోలేకపోతే ప్రత్యామ్నాయం చూడ్డంలో మీ భాగస్వామ్యం కీలకం అన్నారు.. పార్టీలో ఇద్దరి మధ్య వివాదం ఉన్నప్పుడు పిలిచి సమన్వయం చేయాల్సిన బాధ్యత మీది. మీ పరిధిలో 7కు ఏడు గెలిపించాల్సిన బాధ్యత మీది. బాధ్యత, అధికారం రెండూ తీసుకోండి. మీరు సమర్థులని భావించి, మీకు ఈ బాధ్యతలు అప్పగించడం జరిగింది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమన్వయం చేయడం, జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీ– నిర్మాణం మీ ప్రధాన బాధ్యత. అలాగే ప్రజా సంబంధిత అంశాల్లో చురుగ్గా ఉండాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మన నాయకత్వ ప్రతిభ బయటపడుతుంది. భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ బయటపడుతుంది. అప్పుడే ఆ బ్యాట్స్‌మెన్ ప్రజలకు ఇష్టుడు అవుతాడు. ఇదికూడా అంతే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనం చేసే పనులవల్ల మనం ఎలివేట్ అవుతాం. ప్రజల దగ్గర, పార్టీలోనూ గౌరవం పెరుగుతుంది. ఇమేజీ పెరుగుతుంది. మన పనితీరు వల్లే మనం మన్ననలను పొందగలుగుతామని కీలక సూచనలు చేశారు.

## నామినేషన్ దాఖలు చేసిన పాకా

### పార్టీలో వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం

విజయవాడ,ఏప్రిల్29( :
బీజేపీ రాజ్యసభ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి తరపున పాకా వెంకట సత్యనారాయణను ఎంపిక చేయడంతో ఆయన మంగళవారం విజయవాడలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పార్థసారథి, ఇతర నేతలు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాకా మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా తాను బీజేపీలో పని చేస్తున్నానని, బీజేపీ పట్టణ అధ్యక్షుడి నుంచి రాష్ట్ర నేతగా ఎదిగానని, డ్రాఫ్టింగ్ కమిటీ– ఛైర్మన్‌గా, కేంద్ర మంత్రుల బృందానికి కన్వీనర్‌గా, క్రమశిక్షణ సంఘం కమిటీ– ఛైర్మన్‌గా పని చేశానని అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి పార్టీలో ప్రాధాన్యత, పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు వస్తుందనేందుకు తనకు రాజ్యసభ ఎంపికే నిదర్శనమని పాకా వెంకట సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర నేతలు అందరూ తన పేరు సూచించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు–కునేలా పని చేస్తానని అన్నారు. ఏపీలో బీజేపీ బలోపేతం చేస్తూ కూటమి లక్ష్యాలను ముందుకు తీసుకెళతానన్నారు. అన్ని వర్గాల వారిని అక్కున చేర్చుకునేలా కలిసి పని చేస్తామని, దేశం హితం, రాష్ట్రం అభివృద్ధి కోసం కలిసి ప్రయాణిస్తామని స్పష్టం చేశారు. మోదీ నేతృత్వంలో జరిగే అభివృద్ధిలో తనకు భాగస్వామ్యం కలగడం ఆనందంగా ఉందన్నారు. మోదీ, అమిత్ షా, నడ్డాలతో కలిసి పనిచేసే అవకాశం రావడం మా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. వివాదాస్పద చట్టాలు పక్కన పెట్టి మోదీ తీసుకునే నిర్ణయాలు ఆదర్శంగా ఉ న్నాయని పాకా వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. పాకా సత్యనారాయణ మొట్టమొదటి నుంచీ బీజేపీ కోసం పని చేశారని, ఆయన సేవలు గుర్తించి రాజ్యసభకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. పార్టీని నమ్ముకుని పని చేసిన వ్యక్తికి సముచిత స్థానం దక్కిందని అన్నారు. తాను, ఆయన భీమవరం రోడ్లపై ఒకే బండి మీద తిరిగామని, 35 సంవత్సరాలుగా మేము కలిసి పని చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు ఢిల్లీలో కూడా మేమిద్దరం రాష్ట్రం కోసం కలిసి పని చేస్తామని అన్నారు. కార్యకర్తలు సేవలను గుర్తించి ఇటీవల పార్టీ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటు–ందని, తాను, పాకా సత్యనారాయణ, సోము వీర్రాజు, సత్యకుమార్‌లు సమకాలీకులమని తెలిపారు. మేమంతా కలిసిపని చేశామని.. ఇప్పుడు కలిసి పదవుల ద్వారా అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యామన్నారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటు–దని శ్రీనివాస వర్మ అన్నారు.

## రాజ్యసభకు పాకా నామినేషన్ దాఖలు

### చంద్రబాబుతో బిజెపి నేతల మర్యాదపూర్వకభేటీ

అమరావతి,ఏప్రిల్29(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ నేత పాకా వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు.. ఏపీ శాసనసభ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి తమ నామినేషన్ పత్రాలను అందించారు. నామినేషన్ పత్రాల దాఖలు కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు.. తదితర ఇతర నేతలు పాల్గొన్నారు.. నామినేషన్ వేసిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూటమి రాజ్యసభ అభ్యర్థి పాకా సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు... బీజేపీతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎంకు వివరించారు.. కొద్దిసేపు తాజా రాజకీయ పరిణామాలపై వీరి మధ్య చర్చ జరిగింది.. ఈ సమావేశంలో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.. రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో.. ఏపీ నుంచి రాజ్యసభకు ఖాళీ ఏర్పడింది.. ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఇవాల్టితో నామినేషన్ దాఖలు గడువు ముగియనుంది.. ఇక, టీ–డీపీ, జనసేన, బీజేపీ కూటమి నుంచి రాజ్యసభ బరిలో నిలిచేది ఎవరు? అనే చర్చ సాగుతోన్న తరుణంలో.. టీ–డీపీ–జనసేన.. బీజేపీకి ఆ స్థానాన్ని వదిలేసింది.. దీంతో.. పార్టీతో సుదీర్ఘ కాలం పనిచేస్తూ వస్తున్న పాకా వెంకట సత్యనారాయణను బీజేపీ తమ అభ్యర్థిగా ప్రకటించడం.. ఈ రోజు నామినేషన్ వేయడం జరిగిపోయాయి.. 1980 నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తగా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ,జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, భీమవరం మునిసిపల్ కౌన్సిలర్‌గా ప్రజల మన్ననలు పొంది, ఓబీసీ సంఘాల నాయకుడిగా బీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు–పడుతూ, రాజ్యసభ ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన పాక వెంకట సత్యనారాయణ ఎన్నిక లాంఛనమే కానుంది.

## శరవేగంగా రాజధాని పర్యటన ఏర్పాట్లు

### మరోమారు అధికారులతో పరిశీలించిన నారాయణ

అమరావతి,ఏప్రిల్29(సాక్ష్యం):



ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. చంద్రబాబు, మంత్రులు సమీక్షలు చేస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అలాగేమంత్రుల కమిటీ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను బుధవారం నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు– మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారని నారాయణ తెలిపారు. అన్నీ సక్రమంగా సాగుతున్నాయి. ఇక రాజధాని నిర్మాణం వేగం పుంజుకుంటుందని మంత్రి అన్నారు.

## వీధిలో చిన్నారిని వదిలేసిన తల్లి

### పోషించే స్థోమత లేదని లేఖలో వెల్లడి

అనంతపురం,ఏప్రిల్29(సాక్ష్యం): ఏ కష్టం వచ్చిందో ఏమో తెలియదు.. కానీ, ఓ తల్లి తన కన్న బిడ్డని పోషించలేక ఓ ఇంటి ముందు వదిలేసి వెళ్లిపోయింది. హృదయ విదాకర ఘటపురంలో వెలుగు చూసింది.. ఆధునిక సమాజంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీ– పడుతోందని చెబుతున్నా.. కనీసం కన్నబిడ్డలను కూడా పోషించలేని స్థితిలో ఎంతో మంది ఉన్నారని చెప్పడానికి ఈ ఘటన అద్దం పడుతోందనే చెప్పాలి..అనంతపురంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అభం శుభం తెలియని రోజుల వ్యవధిలో ఉన్న చిన్నారిని గుర్తు తెలియని మహిళ రాత్రి సమయంలో విజయనగర్ కాలనీలోని ఓ ఇంటి ముందు వదిలేసి వెళ్లిపోయింది. చిన్నారి ఏడుపును గమనించిన స్థానికులు బయటకు వచ్చి చూడగా ముద్దులొలికే చిన్నారి నుదుటున బొట్టుతో కనిపించింది. చిన్నారి వద్ద ఓ లేఖ ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. లేఖలో తన బిడ్డను నేను పోషించలేక వదిలి వెళ్లిపోతున్నానని.. ఈ బిడ్డకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని తాను కోరుకుంటున్నట్లు లేఖలో రాసింది. పోలీసులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు.. శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఒకటో పట్టణ పోలీసులు ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

## ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు.: జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ,ఏప్రిల్29(సాక్ష్యం): ప్రధాని పర్యటనకు పటిష్ట ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, పర్యటన విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు, లైజనింగ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రానున్న దృష్ట్యా అందరి భాగస్వామ్యంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్యాబినేట్ సబ్ కమీటి ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించి దశ దిశ నిర్ధేశిస్తున్నారన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రాజధాని లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో సభా వేదికకు జిల్లా నుండి బస్సు సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా రైతులు, పారిశ్రామిక వేత్తలు, విద్య వైద్య వివిధ రంగాలకు చెందిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకురావాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి బయలు దేరే బస్సులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుండి సుమారు లక్ష మంది కార్యక్రమానికి హాజరు కానున్న నేపథ్యంలో త్రాగునీరు, ఆహారం, తదితర అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణకు స్థానిక కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏర్పాట్ల సమన్వాయానికి ప్రత్యేక అధికారులకు భాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అధికారలు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమిష్టి భాగస్వామ్యంతో గౌరవ ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రధాన మంత్రి పర్యటనకు జిల్లా నుండి చేసిన ఏర్పాట్లను మంత్రికి వివరించారు. జిల్లా నుంచి ప్రధాన కార్యక్రమ వేదికకు చేరుకునేందుకు ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేసిన బస్సులు, ప్రతి బస్సుకు ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్‌లు, ప్రజలకు కల్పించిన సౌకర్యాలు, వైద్య శిభిరాలు, తదితరల అంశాల మొబలైజేషన్ ప్రణాళికను ఇన్‌చార్జ్ మంత్రికి వివరించారు. సమన్వయ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్. ఎం. ధ్యానచంద్ర, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డివో కె. చైతన్య, తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## నర్సంపేట మార్కెట్ వైస్ ఛైర్మన్ హరిబాబు

**ఖానాపురం ఏప్రిల్ 29 ( సాక్ష్యం న్యూస్ ) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రంగాపురం గ్రామంలో శ్రీహనుమాన్ రైతు పరపతి మరియు మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం అధ్యక్షులు తక్కలపల్లి బాబురావు అధ్యక్షతన నర్సంపేట ఏఎంసీ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందన్నారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. కేవలం ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17 శాతం మాయిశ్చర్ ఉండాలి అని అన్నారు. నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్ లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ టి శ్రీనివాస్ , శ్రీహనుమాన్ రైతు పరపతి మరియు మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు తక్కళ్ళపల్లి బాబురావు ,సంఘ పెద్దలు మాచర్ల కొమ్మాలు ,సంఘం కార్యదర్శి మాచర్ల నరేష్ , ఉపాధ్యక్షులు బందరపు శ్రీనివాస్ , కోశాధికారి పొద్దుటూరు వాసుదేవ్ ,సహా కార్యదర్శి మాచర్ల శ్రీను, చిట్టబోయిన ప్రవీణ్ , మిరాల సోమయ్య , పిండి కుమార్ , పులి పెద్ద వీరయ్య , శరభయ్య , దేగల సదయ్య , తాళ్ల కొమ్మలు కోమండ్లనారాయణ , యాకూబ్ అలీ , పిండికుమార్ ,అబాలకృష్ణ ,యాకయ్య



, కునమల కట్ట స్వామి , కందిక యాకయ్య , వేములపల్లి రవి , ,నరేష్ రైతులు , హమాలీలు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా తరలివచ్చి తెలంగాణ పట్ల ఉన్న ప్రేమను చాటిచెప్పిన ప్రజలు

**తిరుగు ప్రయాణంలో ప్రేమ ఆప్యాయతలు మరువరానివి**
**భారీ రజతోత్సవ సంబరాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**
**టెలి కాన్ఫరెన్స్ లో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి**

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :



జనగామ:వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన గులాబీ జెండా రజతోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ప్రతి పనిని ప్రతి మండలం, పట్టణ కేంద్రం, గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు చాలా అద్భుతంగా పని చేశారు. ముఖ్యంగా జెండా గద్దెలను ఏర్పాటు చేయడంలోనూ, గోడలకు వాల్ రైటింగ్స్ వేయడంలోనూ, పోస్టర్లను అతికించడంలోనూ, ప్రత్యేకమైన వాల్ పోస్టర్, ఫ్లెక్సీలు బ్యానర్లు చేయించుకోవడంలోనూ, సోషల్ మీడియా ద్వారా రజతోత్సవం గురించి విస్తృతంగా బ్రహ్మాండంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కార్యక్రమంను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి టెలి కాన్ఫరెన్స్ లో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ప్రజలు స్వచ్ఛందంగా తరిలివచ్చి కెసిఆర్ పట్ల ఉన్న ప్రేమను చాటి చెప్పారు. అదే విధంగా ప్రజలకు కల్పించే సౌకర్యాలు ఎంతో చక్కగా అందించారు. అధినేత కెసిఆర్ తిరుగు ప్రయాణంలో జనగామ నియోజకవర్గంలో అడుగుపెట్టిన మొదలు నుండి తమ ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రం వరకు దారి పొడవున నాయకులు కార్యకర్తలు చూపించిన ప్రేమ ఆప్యాయ తలు మరువ రానివని కేసీఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం సభాస్థలి నుండి ఎర్రబెల్లి వరకు వందలాది వాహనాలతో ముందుండి కెసిఆర్ గమ్య స్థానానికి చేర్చిన మన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

## జనగామ బిఆర్ఎస్ పట్టణ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన జనగామ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్. శివరాజ్ యాదవ్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

జనగామ పట్టణ 13వార్డు చెందిన పానుగంటి ప్రవీణ్ గారు నిన్న మరణించిన విషయం తెలుసుకొని వారి భౌతిక కాయానికి మంగళవారం





రోజున పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గాదెపాక రామచందర్,బొట్ల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,13వ వార్డు అధ్యక్షులు మిద్దేపాక స్టాలిన్,16వ వార్డు అధ్యక్షులు గాదెపాక ప్రసాద్, షామీర్పేట గ్రామం ఎస్సీ సెల్ అధ్యక్షులు తాండ్ర నరసింహులు,యూత్ కాంగ్రెస్ నాయకులు అరవింద్,పాష,14వ వార్డు అధ్యక్షులు మహ్మద్ అజమ్,15వ వార్డు అధ్యక్షులు మల్లోజు గిరిబాబు,13వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె ఉమేష్,తిప్పారపు రామచందర్,తిప్పరాపు ఉప్పలయ్య,తోట జాన్,13వ వార్డు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గోంగళ్ళ సాయిచరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి నీ కలిసిన టీ యుడబ్ల్యూ జె (ఐ జె యూ)వరంగల్ జిల్లా కమిటీ నాయకులు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి, జిల్లా



ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టుల ప్రధాన సమస్యల పరిష్కారం గురించి మంగళవారం వినతి పత్రం అందించారు.వరంగల్ ఉరుసు గుట్ట సమీపం లోని నాని గార్డెన్స్ లో జరిగిన భూభారతి పై ప్రజలకు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ టీ యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్ ,ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్,జిల్లా కమిటీ బాధ్యులు మంత్రిని కలిసి జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, ఇళ్ల స్థలాలను వరంగల్ జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు కూర్న వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు బొమ్మినేని సతీష్ గౌడ్, చిర్ర రాజు, కమిటీ సభ్యులు అక్రం ,బాబర్ , బషీర్ , సీనియర్ యూనియన్ నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కందుల శ్రీధర్, నిమ్మకాయల నరేష్, సిద్దోజు నితీష్ ,పారిజాతం సంతోష్ కుమార్, పేసరి రాజేంద్రప్రసాద్, రజిని నాయుడు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వీడీసులకు వ్యతిరేకంగా కదం తొక్కిన బాధిత బహుజనులు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్న ఏర్గట్ల






మండలం తాళ్లరాంపూర్ గౌడ కులస్తుల బహిష్కరణ పై బీడీసీలకు వ్యతిరేకంగా బహుజనులంతా మంగళవారం కదం తొక్కారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ ర్యాలీ పట్టణంలోని నిమ్మల గార్డెన్ నుండి ప్రారంభమై పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నివేదికను సమర్పించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ నీటి నవీన యుగంలో కూడా మనుషులను మనుషులు వెలివేయడం సిగ్గుచేటు అన్నారు. ఒక కులానికి వర్గానికి చెందిన వారిని టార్గెట్ చేయడం అనాగరిక పరిపాలన అని అన్నారు. చట్ట వ్యతిరేకంగా కొనసాగుతున్న వీడిసిల ఆగడాలను ఇకనుండి అయినా విరమించుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న గ్రామాల వీడీసీలను వెంటనే రద్దు చేయాలని, ఇలాంటి విషయాలపై ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తుందని తప్పు పట్టారు. రాష్ట్రంలో ఎక్కలేని విధంగా ఆర్మూర్ డివిజన్లోని పలు గ్రామాలలో విడీసీల పెత్తందారితనం ఆగడాలు మితిమీరుతున్నాయని, పలు బహుజన సంఘాలు మండిపడ్డాయి. వీడీసీల ఆగడాలకు ఎన్నో కుటుంబాలు చితికి ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని, మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేయని తప్పులకు ఒక వర్గాన్ని వెలివేయడం ద్వారా ఆయా కుటుంబాల సభ్యులు ఆర్థికంగా మానసికంగా చితికి పోతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి వీడీసీల ఆగడాలకు అడ్డుకట్ట వేసి వెంటనే రద్దు చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పట్టణంలోని ఆర్డీఓ రాజ గౌడు కు వినోద్ పత్రాన్ని సమర్పించారు. విడిసి ఆగడాలపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని ఎడల భవిష్యత్తులో మరిన్ని ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బిసి జనసేన అధ్యక్షులు రాజారామ్ యాదవ్, జేఏసీ అధ్యక్షులు డి. నరసింహ చారి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు దేగాం యాదవ్, పి ఐ ప్రజాపంతా జాతీయ నాయకులు వి ప్రభాకర్, ప్రజా సంఘాల జేఏసీ నాయకులు సావెల్ గంగాధర్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు దత్తాద్రి, గంగపుత్ర సంఘం నాయకులు బట్టు నరేందర్, రజక సంఘం నాయకులు గోపన్నపల్లి శంకర్, ఆరెకట్కే సంఘం నాయకులు బుస్సాపూర్ శంకర్, మేర సంఘం నాయకులు రవినాథ్, తాళ్ల రాంపూర్ గౌడ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ కన్వెన్షన్ హాల్లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

మెదక్ జిల్లా ప్రతినిధి
సాక్ష్యం న్యూస్ 29 ఏప్రిల్

మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు,మెదక్ ఎమ్మేలే మైనంపల్లి రోహిత్ రావు,రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్, మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్లా వరప్రసాద్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మేన్ సుహాసిని రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విస్తృత భావజాలం ఉన్న పార్టీ అని.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుందని.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత నిర్మాణ పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రభుత్వ అభివృద్ధి పనులను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పలువురి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ.. పార్టీ కోసం పని చేసిన వారికే అన్ని రకాల పదవులను ఇవ్వనున్నట్లుగా పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీనే నమ్ముకుని పని చేయడం వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బ్లాక్, మండల,గ్రామ కమిటీలను ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. జిల్లాలో 493 గ్రామాలు, 21 మండలాలు, 2 అసెంబ్లీని యోజకవర్గాల్లో 4 బ్లాక్ లు ఉన్నాయి. వీటన్నింటికి కొత్త అధ్యక్షులను ఎన్నుకుంటారు. ఆ తర్వాత మే 3 నుంచి 19 వరకు అసెంబ్లీ, బ్లాక్ లెవల్, 13 నుంచి 20 వరకు మండల స్థాయి మీటింగ్ లు జరుగుతాయి. మండల పార్టీ అధ్యక్ష పదవికి ఐదుగురి పేర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ముగ్గురి పేర్లతో టీపీసీసీకి ప్రపోజల్ పంపుతారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 18 నెలలోనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు విదేశాల నుంచి లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు తెచ్చారన్నారు. ఈ దేశంలోనే మొదటి సారిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని వివరించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, సుప్రభాత రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు భవాని, మెదక్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్, సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొనారు.



## మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలి

### దళిత గిరిజన ఆదివాసీ ప్రజా సంఘాల డిమాండ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వ బలగాలు మావోయిస్టులపై హత్యా కాండ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, ఆ ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని దళిత గిరిజన ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హన్మకొండ అంబేద్కర్ సెంటర్ వద్ద దళిత గిరిజన ఆదివాసీ ప్రజా సంఘాల అద్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ సిద్ధబోయిన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ప్రతినిధులను చర్చలకు పిలవాలని మావోయిస్టు పార్టీని అంతం చేయాలని ఛత్తీస్‌గఢ్ , దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో బలగాలను మోహరించి వారి




తుడిచిపెట్టాలని కేంద్రం ప్రకటించిందన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా చివరి మావోయిస్టును చంపేదాకా వదిలిపెట్టబోమని మాట్లాడటం ప్రజాస్వామిక దేశంలో అత్యంత అభ్యంతకర విషయం అని తెలిపారు. సైన్యం తమ సొంత ఆస్తిగా ఆయన మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. చర్చలకు పిలవాలని మావోయిస్టు పార్టీ ప్రతినిధులు అడుగుతుంటే వారిని గౌరవించి పిలువకుండా తుదిముట్టించేదాకా వదలబోమనటం దుర్మార్గమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఆదివాసీలను నిర్మూలించే పద్ధతిని మోడీ సర్కారు కొనసాగిస్తున్నదన్నారు. సాయుధలైన మావోయిస్టులకు, పోలీసు బలగాలకు మధ్య జరుగున్న యుద్ధంలా అది లేదనీ, బలగాలు అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి వారిని అడవుల నుంచి వెళ్లగొట్టేలా ఉందని చెప్పారు. అక్కడ మానవ, ఆదివాసీ, గిరిజన హక్కులను హరణ జరుగుతున్నదని వాపోయారు. ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలోని విలువైన ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర దాని వెనుక ఉన్నదని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో తెలంగాణలోని రెండు మండలాలు కూడా ఉన్నాయని తెలిపారు. భారత్ సమ్మిట్‌లో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, ఆదివాసీ, గిరిజన హక్కులపై కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లు చేస్తే సరిపోదనీ, ఆదివాసీలపై జరుగుతున్నదాడిని ఆపేలా కేంద్రంపై ఒత్తడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## గ్రీవెన్స్ సెల్ లో దరఖాస్తు చేసుకున్న బాధితులకు అండగా కొమ్మూరి

జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా కలెక్టరేట్లో గ్రీవెన్సెల్లో దరఖాస్తు చేసుకున్న బాధితులకు అండగా ఉ






ంటానని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి స్పందించి మంగళవారం రోజున బాధితులు పర్ష మల్లయ్య,లక్ష్మి దంపతుల ఇంటికి వెళ్లి వారి కుమారుడు సాయిరాం గారి ఇంటికి వెళ్లి స్వయంగా పలకరించి.వారి యొక్క పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వెంటనే సంబంధిత అధికారులు ఆర్డీవో గోపి రామ్ గారు మరియు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు గార్లకి ఆదేశాలు జారీ చేసి ఆ అన్ని రకాల అర్హతల ఉండి అవకాశాలు పథకాలు పొందలేని పరిస్థితిలో ఉంటే ప్రభుత్వాన్ని చెడ్డ పేరు వస్తుందని ఇలాంటి పరిస్థితులు మరొకసారి పునరావృతం కావద్దని అధికారులు క్షేత్రస్థాయిలో అన్ని విధాలుగా పరిశీలన విచారణ జరిపి అర్హులైనటువంటి ప్రజలకు అన్ని రకాల పథకాలు వర్తింపజేసే క్రమంలో అలసత్వం వహిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉకోదని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా బాధ్యతలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మరియు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నేను అన్ని విధాలుగా మిమ్మల్ని మీ కుటుంబాన్ని ఆదుకుంటామని ఏ రోజు కూడా ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని మీకేదైనా సమస్య ఉంటే నేరుగా నా నంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని వారితో మాట్లాడి వారి యొక్క కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి గారు, మార్కెట్ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీలు కరుణాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు మేడ శ్రీనివాస్, ఆలేటి సిద్ధిరాములు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,వివిధ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, బోరెల్లి సిద్ధులు,పర్వతాలు, మధు,మంగ సత్యం, బాలచందర్,శేఖర్ యాదవ్, అరవింద్,నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నడుము నొప్పి ఉంటే
# కిడ్నీలో రాళ్లు ఉన్నట్లేనా?

*లక్షణాలేంటో మీకు తెలుసా? *మూత్రపిండాల్లో రాళ్లు ఎందుకు ఏర్పడతాయి? *కిడ్నీలో రాళ్లు ఉంటే ఎలాంటి లక్షణాలుంటాయి?

**ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీలో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, ప్రారంభ దశలోనే దీనిని గుర్తించడం ద్వారా సులభంగా సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కానీ, చాలా మందికి అసలు కిడ్నీలో రాళ్లు ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలియక సమయాన్ని వృథా చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే అసలు కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి? దీని లక్షణాలు ఏంటి? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.**

**కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి:** మూత్ర పిండాల్లో రాళ్లు కాల్షియం అక్సినేట్, కాల్షియం ఫాస్పేట్ రెండు రకాలుగా ఉంటాయి. మూత్రంలో ఘన పదార్థాలైన సోడియం, పొటాషియం, యూరిక్ యాసిడ్, కాల్షియంతో పాటు రకరకాల పదార్థాలు ఉంటాయి. ఈ ఘన పదార్థాలు మూత్రంలో కరగకుండా ఉంటే అవి చిన్న చిన్న గుళికలుగా మారుతాయని నిపుణులు తెలిపారు. ఇలా మూత్రంలోని కొన్ని రసాయనాలు బయటకు వెళ్లకుండా లోపలే పేరుకుపోవటం వల్ల తలెత్తే స్ఫటికాలు కిడ్నీలో రాళ్లకు దారితీస్తాయని వివరిస్తున్నారు.

**కిడ్నీలో రాళ్లు ఉంటే కనిపించే లక్షణాలు ఇవే:**
నడుమునొప్పి, కడుపునొప్పి: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడే వారిలో ఎక్కువగా నడుమునొప్పి, కడుపునొప్పి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రనాళంలో రాయి అటుఇటు కదిలినప్పుడు నొప్పి వస్తుందని తెలిపారు. ఇంకా రాయి మూత్రనాళంలో అడ్డుపడి కిడ్నీపై ఒత్తిడి పెంచుతుందని.. ఫలితంగా కిడ్నీ నొప్పి అకస్మాత్తుగా వస్తుందని వివరిస్తున్నారు. కిడ్నీలో పెద్ద రాళ్లు ఉంటే నొప్పి ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

**కడుపు నొప్పి**



మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట: కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్ర విసర్జన సమయంలో విపరీతమైన నొప్పి లేదా మంటగా ఉంటుందని తెలిపారు. రాయి మూత్రాశయం, బ్లాడర్ మధ్యలో ఉన్నప్పుడు ఈ నొప్పి వస్తుందని అంటున్నారు. ఒకవేళ కిడ్నీలో రాళ్ల సమస్యను గుర్తించకపోతే అని యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్‌కు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీకు ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

**మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట**

తరచుగా బాత్రూమ్‌కు వెళ్లడం: కిడ్నీలో రాళ్లు ఉన్న వారు తరచూగా మూత్ర విసర్జన చేస్తారని నిపుణులు చెబుతున్నారు. సాధారణ వ్యక్తులతో పోలిస్తే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారని.. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఈ లక్షణం కనిపిస్తుందని వివరిస్తున్నారు.

**మూత్రంలో రక్తం:** ఇంకా కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారిలో మూత్రంలో రక్తం కనిపిస్తుందని నిపుణులు అంటున్నారు. రక్తం ఎరుపు, గులాబీ లేదా గోధుమ రంగులో ఉంటుందని.. ఒక్కోసారి రక్తంలో కణాలు, మైక్రోస్కోప్ లేకుండా చూడలేనంత చిన్నవిగా ఉంటాయని తెలిపారు. దీన్ని మైక్రోస్కోపిక్ హెమటూరియా అంటారని చెబుతున్నారు.

**మూత్రంలో రక్తం**



**మూత్రం దుర్వాసన:** సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వ్యక్తుల్లో మూత్రం వాసన రాదని.. కానీ, కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్రం నురుగుతో పాటు దుర్వాసన వస్తుందని అంటున్నారు. ఇంకా యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడూ కూడా మూత్రం ఇలానే వస్తుందని చెబుతున్నారు. బ్యాక్టీరియా కారణంగా యూరిన్ దుర్వాసన వస్తుందని వివరిస్తున్నారు.

**కొద్దిగా మూత్ర విసర్జన చేయడం:** ముఖ్యంగా మూత్రం పోసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని నిపుణులు అంటున్నారు. మూత్రపిండాల్లో కొన్నిసార్లు పెద్ద రాళ్లు మూత్ర నాళంలో చిక్కుకుపోతాయని.. దీని వల్ల మూత్ర విసర్జన సాఫీగా జరగదని చెబుతున్నారు. ఇంకా మూత్ర ప్రవాహాన్ని రాళ్లు అడ్డుకుంటాయని.. ఫలితంగా వాష్‌రూమ్‌కు వెళ్లిన ప్రతి సారీ కొద్ది మొత్తంలో మూత్రం వస్తుందని వివరిస్తున్నారు.

**మూత్ర పిండాలు**



**వికారం, వాంతులు:** మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి వికారం, వాంతుల లక్షణాలు సాధారణంగా కనిపిస్తుంటాయని నిపుణులు అంటున్నారు. దీని వల్ల నొప్పి కూడా ఎక్కువగా బాధ పెడుతుంటుందని వివరిస్తున్నారు.

చలి జ్వరం: ఇంకా మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో చలి జ్వరం లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. ఎందుకంటే కిడ్నీలో ఉండే రాళ్లు మూత్ర నాళాన్ని అడ్డుగా ఏర్పడి మూత్రం బయటకి విసర్జితం కాకుండా చేస్తుందని తెలిపారు. ఇలా రాళ్లు అడ్డుపడటం వల్ల మూత్రం తిరిగి కిడ్నీలోకి చేరి ఇన్‌ఫెక్షన్‌కి దారి తీసి.. ఇన్ఫెక్షన్ వల్ల చలి జ్వరం వస్తుందని వివరిస్తున్నారు.



# బీపీ, షుగర్ ఉన్నవాళ్లు మందు తాగొచ్చా?





* ఇలా చేస్తే డేంజర్!
* రోజురోజుకూ పెరుగుతున్న డయాబెటిస్ బాధితుల సంఖ్య
* మద్యం విషయంలో నిపుణుల కీలక సూచనలు

ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా మెజార్టీ జనాలు డయాబెటిస్ బాధితులే. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయితే నిత్యం మందులు వాడాల్సిందే. అంతేకాకుండా తినే ఆహారం విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలోనే మధుమేహులు మద్యం తాగొచ్చా? తాగితే ఏం జరుగుతుంది? అనే సందేహాలు వస్తుంటాయి. మరి దీనికి నిపుణుల సమాధానం ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.ఈ రోజుల్లో చాలా మందికి మద్యం తాగే అలవాటు ఉంది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయమేమిటంటే మందు తాగడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువని, ఇక మధుమేహం ఉన్నవారు ఆల్కహాల్ తాగితే మరికొన్ని అనారోగ్య సమస్యలు వచ్చే ఛాన్స్ ఉంటుందంటున్నారు. అసలు డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు మద్యం తాగకపోవడమే మంచిదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎస్ మనోహర్ అంటున్నారు. డయాబెటిస్‌కు మద్యం తోడైతే అగ్నికి ఆజ్యం పోసినట్లే అని వివరిస్తున్నారు. ఎందుకంటే మధుమేహులకు సహజంగానే నాడులు దెబ్బతినే ముప్పు ఎక్కువని, దీనికి తోడు డ్రింక్ చేయడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని అంటున్నారు. ఎంత ఎక్కువకాలం నుంచి డయాబెటిస్‌తో బాధపడుతుంటే అంత ఎక్కువగా నాడులు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.దీని కారణంగానే చాలా మంది కాళ్లు చేతుల తిమ్మిర్లు, మంట పెట్టటం, సూదులతో పొడిచినట్టు అనిపించటం వంటి సమస్యలతో ఇబ్బందులుపడతారని అంటున్నారు. ఇక దీనికి మద్యం కూడా తోడైతే సమస్య మరింత తీవ్రమవుతుందని, ఇంకాస్త త్వరగా నాడులు దెబ్బతినే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఈ కారణంగా కాళ్లు మొద్దుబారి, పుండ్లు పడొచ్చని, ఒకవేళ పుండ్లు మానకపోతే వేళ్లు, పాదాలు, కాళ్లు తొలగించాల్సి రావొచ్చని అంటున్నారు. ఇవేకాకుండా ఇంకొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.సాధారణంగానే షుగర్ ఉన్నవారిలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండవు. అదే వారు ఆల్కహాల్ సేవించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలలో చాలా మార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా మద్యం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది హైపోగ్లైసీమియాకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా తక్కువగా ఉండే పరిస్థితిని హైపోగ్లైసీమియా అంటారు. చెమటలు పట్టడం, వణుకు, ఆకలి, బలహీనత, మూర్ఛ వంటివి దీని లక్షణాలు. ఇక దీనిని నియంత్రించకుండా వదిలేస్తే ఆకస్మిక మరణానికి దారితీయవచ్చంటున్నారు నిపుణులు.కాబట్టి డయాబెటిక్ రోగులు వీలైనంత వరకు మద్యానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఎప్పుడైనా మద్యం తాగాల్సి వస్తే విధిగా భోజనం చేసి, ఆ తర్వాత మాత్రలు వేసుకోవాలని సూచిస్తున్నారు. మద్యం తాగాక భోజనం చేయకపోతే మందులు వేసుకోవద్దని అంటున్నారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మనోహర్ చెబుతున్నారు.

# ఇవి పాటిస్తే సక్సెస్ మీదే

**ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు ప్రతి మహిళ జీవితం ఉరుకులు పరుగులే. పిల్లలు స్కూల్, భర్త ఆఫీస్ నుంచి ఇంటి పనులు వరకు. ఇంకా కొందరు వీటితోపాటు ఉద్యోగాలు చేస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల మధ్య వారి ఆరోగ్యం, లక్ష్యాలను పట్టించుకోరు.**

మరి ఇలా కాకుండా వారి కలలు నెరవేర్చుకోవాలన్నా, ఉన్నతి సాధించాలన్నా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా, దృఢంగా ఉండడం ఎంతో అవసరం ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే సంపూర్ణ ఆరోగ్యంతోనే మనం అన్నింటా శక్తిమంతులవుతారు. ఇందుకోసం చక్కటి పోషకాహారం తీసుకోవడంతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**సరైన పోషకాహారం తప్పనిసరి:** ఏ వయసులో ఉన్న మహిళలైనా సరే మంచి పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఇందులో భాగంగా తాజా పండ్లు, కూరగాయలు, మాంసం, చేపలు, బీన్స్, పెరుగు, మొలకెత్తిన గింజలు వంటి ప్రొటీన్లు ఎక్కువగా లభించే పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. వీటివల్ల శరీరంలో ఎక్కువ మొత్తంలో శక్తి ఉత్పత్తవుతుందని తెలిపారు. దీని వల్ల బరువు అదుపులో ఉండి చురుగ్గా ఉండడంతో పాటు ఏ పనైనా శ్రద్ధగా చేసుకోగలుగుతారని వివరిస్తున్నారు

**పోషకాహారం**

ముఖ్యంగా మహిళలు నెలసరి సమయంలో కూడా ఎక్కువ శక్తి కోల్పోయే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇలాంటి సమయంలో ఐరన్ ఎక్కువగా లభించే మొలకెత్తిన గింజలు, బాదం, రెడ్ మీట్ వంటివి తీసుకోవడం వల్ల కోల్పోయిన శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంటుందని వెల్లడిస్తున్నారు.
ఇక గర్భధారణ సమయంలో, ప్రసవం తర్వాత మొదలైన సందర్భాల్లో కూడా ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. అయితే, ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా శక్తిమంతంగా ఉండడానికి డాక్టర్ సలహాతో మంచి పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అంటున్నారు.

**గర్భిణీ**

మహిళలు పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో.. దాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం కూడా అంతే ముఖ్యమని అంటున్నారు. బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ వంటివి రోజూ ఇష్టం వచ్చినట్లుగా ఎప్పుడు పడితే అప్పుడు చేయకుండా.. వాటికంటూ ఒక కచ్చితమైన సమయం నిర్దేశించుకోవాలని సూచిస్తున్నారు. అలాగే ఒకేసారి ఎక్కువ తినకుండా కొద్ది మొత్తంలో ఎక్కువసార్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతున్నారు. ముఖ్యంగా బయట దొరికే స్నాక్స్, జంక్‌ఫుడ్‌కు సాధ్యమైనంత దూరంగా ఉండడం మంచిదని సలహా ఇస్తున్నారు. వీటన్నిటినీ క్రమం తప్పకుండా పాటిస్తే ఆరోగ్యానికి ఆరోగ్యం.. శరీరానికి శక్తీ లభిస్తాయని వివరిస్తున్నారు.

**వ్యాయామం మానద్దు**

శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు కావడానికి వ్యాయామం ఎంతగానో సహకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వ్యాయామం చేసే క్రమంలో శరీరంలోని కణజాలాలకు ఆక్సిజన్, పోషకాలు బాగా సరఫరా అవుతాయని వెల్లడిస్తున్నారు. ఫలితంగా గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుందని అంటున్నారు. అలాగే కండరాలు దృఢంగా తయారవడంతో పాటు శరీరానికి శక్తి అందుతుందని వివరిస్తున్నారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని అదనపు క్యాలరీలు కరిగి బరువును కూడా అదుపులో ఉంచుకోవచ్చని సూచిస్తున్నారు.

**ధ్యానం**

వ్యాయామం చేయడం గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు అంటున్నారు. వ్యాయామం చేసే క్రమంలో శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుందని.. తద్వారా గుండె సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడచ్చని వివరిస్తున్నారు. ముఖ్యంగా ఒత్తిడిలో ఉన్నప్పుడు ఓ అరగంట వ్యాయామం చేయడం వల్ల మెదడులో విడుదలయ్యే కొన్ని రకాల రసాయనాల వల్ల మనసు రిలాక్సవుతుందని చెబుతున్నారు. దీంతో పాటు శరీరంలో కొత్త శక్తి ఉత్పత్తి అవుతుందని వెల్లడిస్తున్నారు. కాబట్టి రోజూ ఎదురయ్యే ఒత్తిడి నుంచి విముక్తి పొందాలంటే కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడాన్ని రోజువారీ పనుల్లో భాగం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. అలాగే వ్యాయామం చేయడం వల్ల శరీరం అలసిపోయినట్లై నిద్ర కూడా సుఖంగా, ప్రశాంతంగా పడుతుందని అంటున్నారు.

**వైద్య పరీక్షలు మరవద్దు!**

ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. అయితే చాలామంది ఆడవాళ్లు ఒంట్లో బాగానే ఉంది కదాని.. ఇప్పుడు వైద్య పరీక్షలెందుకు అని అనుకుంటారు. కానీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినా వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా తప్పనిసరిగా చేయించుకోవాలని సలహా ఇస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో వచ్చే రకరకాల ఆరోగ్య సమస్యల గురించి అవగాహన పెంచుకుని అవి రాకుండా ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని చెబుతున్నారు.
ముఖ్యంగా బీపీ, మధుమేహం వంటివి యవ్వనంలో ఉన్నప్పుడు రాకపోయినా వయసు పెరిగే కొద్దీ వస్తుంటాయి. కాబట్టి ముందు నుంచీ వీటిపై అవగాహన పెంచుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో ఆరోగ్యం గురించి చింతించాల్సిన అవసరం ఉండకపోవచ్చని అంటున్నారు.
వీటితో పాటు సంవత్సరానికోసారి దంత పరీక్షలు, దంతాలను శుభ్రం చేయించుకోవడం, రెండేళ్లకోసారి కంటి పరీక్షలు, రోగనిరోధక శక్తి ఎలా ఉందో తెలుసుకోవడానికి ఉపకరించే పరీక్షలు, రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తపడడానికి మమోగ్రామ్; పెల్విక్ ఎగ్జామ్, పాప్‌స్మియర్; ఎముకలకు సంబంధించిన పరీక్షలు మాత్రం నిర్ణీత సమయం ప్రకారం తప్పనిసరిగా చేయించుకోవాలని సూచిస్తున్నారు.

**ఆందోళన వద్దు:** జీవితంలో ఒత్తిళ్లు, సమస్యలు సాధారణంగా వస్తుంటాయి. వాటినే ఆలోచిస్తూ ఆందోళన చెందడం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే అనవసరమైన వాటికి ఆందోళన చెందడం, మానసిక ఒత్తిడి, ఆదుర్ద పడవద్దని సూచిస్తున్నారు. వీటి వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి క్రమంగా క్షీణించి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కాబట్టి ఎప్పుడూ నవ్వుతూ, ఆనందంగా ఉండడం వల్ల ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా జాగ్రత్తపడచ్చని సలహా ఇస్తున్నారు.
ఆనందంగా ఉండండి

**ఆధ్యాత్మిక చింతనతో:** ఆధ్యాత్మిక చింతన ద్వారా కూడా ప్రశాంతను పొంది తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు అంటున్నారు. దీని వల్ల మానసికంగానూ దృఢంగా ఉండచ్చని చెబుతున్నారు. ఇందుకోసం రోజూ రాత్రి పడుకోవడానికి ముందు ప్రశాంతమైన ప్రదేశంలో ఒంటరిగా కూర్చుని కాసేపు ధ్యానం చేయాలని సూచిస్తున్నారు. వీటితో పాటు ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఉండడం, ఆత్మవిశ్వాసం పెంచుకోవడం వల్ల అటు శారీరకంగా, ఇటు మానసికంగా ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండచ్చని సలహా ఇస్తున్నారు. ఈ సలహాలు పాటించడం వల్ల మహిళలు అనకున్న కలలు నెరవేర్చుకోవచ్చు!



## రెండో రోజు పాదయాత్రలో కోదాడ చేరుకున్నజగదీష్





**కోదాడ ఏప్రిల్ 29 (సాక్ష్యం)**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలిస్తే ఖమ్మం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తానని ఖమ్మం పట్టణ నివాసి కోవెలమూడి జగదీష్ మొక్కుకున్న విషయం తెలిసిందే. మొక్కు తీర్చడం కోసం రెండో రోజు పాదయాత్ర కోదాడకు చేరుకోవడంతో కోదాడ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని శైలేశ్వరావు ఆధ్వర్యంలో జగదీష్ కు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. శ్రీనివాసరావు, శోభన్ బాబు, రమేష్, సురేష్, నరేష్ రెడ్డి, రాంబాబు, రామారావు, నాగేశ్వరరావు, సరిహద్దుద్దీన్, సూర్యనారాయణ, రవింద్ర హనుమంతరావు, అశోక్, జానిమియా, ఆదినారాయణ, హబీబ్, లక్ష్మీ నాగేశ్వరరావు, నరసింహారావు ఉన్నారు.

## పాస్టర్‌ను పరామర్శించిన డాక్టర్ వి యేసయ్య



**కోదాడ ఏప్రిల్ 29 (సాక్ష్యం)** ఈనెల గుడ్ ఫ్రైడే రోజున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కుటుంబమంతా తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో నుంచి బయటపడిన పాస్టర్ కాసర్ల శ్యాంసుందర్ ఆపరేషన్ అనంతరము ఇంటికి తిరిగి వచ్చిన సందర్భంగా వారి దగ్గరికి వెళ్లి యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు పరామర్శించి వారు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అసోసియేషన్ కోర్ కమ్యూనిటీ చైర్మన్ సిహెచ్ లుకా కుమార్ వైస్ చైర్మన్ జి ఆర్ అబ్రహం శ్రీనివాస గౌడ్ కోఆర్డినేటర్ ఎం సుందర్రావు వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజారావు, టౌన్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ నియోజకవర్గ సెక్రెటరీ రాజేష్, అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్, కోదాడ మండల ప్రెసిడెంట్ శాంత వర్ధన్, పాల్గొన్నారు

## కబరస్థాన్లో బయటపడ్డ పురాతన శాసనాలు



**కోదాడ ఏప్రిల్ 29 (సాక్ష్యం)** కోదాడలోని పాత కబరస్థాన్లో పురాతన శాసనాలు బయటపడ్డ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఓ వ్యక్తి భూస్థాపత కార్యక్రమం కోసం గుంత తవ్వుతుండగా పురాతన రాగి పలకలు బయటపడ్డయి ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కబరస్తాన్ లో చోటుచేసుకుంది కోదాడ డీఎస్పీ కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. స్థానికంగా ఉన్న కబరస్తాన్ లో గుంత తవ్వుతుండగా పలు రకాల భాషలలో ఉన్న రాగి పలకలు లభ్యమయ్యాయని వక్ఫ్ బోర్డ్ సభ్యులు సమాచారం ఇవ్వడంతో వాటిని స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కు సమాచారం అందించామని వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహసిల్దార్ వాజిద్ అలీ ,పట్టణ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సై రంజిత్ రెడ్డి ఆర్ఐ రాజేష్, పాల్గొన్నారు

## ఉగ్రవాద దాడి హేయమైన చర్య: శాంతి ర్యాలీలో పాయం




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 29 ,(సాక్ష్యం న్యూస్ ),**జమ్మూ కాశ్మీర్ లోని పహల్ గామ్ లో ఇటీవల భారత పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన భారతీయులకు అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ నుండి బూర్గంపహాడ్ ప్రధాన కూడలి వరకు శాంతిర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద దాడి హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటివి మరల పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్య క్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , తదితరులు, పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మిత్రుడి కుటుంబానికి చేయూత



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన ప్రైమ్9 దోర్నకల్ నియోజకవర్గ రిపోర్టర్ సతీష్ తండ్రి బత్తినీ సోమయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు..సతీష్ కుటుంబానికి దోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మిత్ర బృందం సానుభూతి వ్యక్తం చేస్తూ తమ వంతు సహాయాన్ని అందించారు..సతీష్ కుటుంబానికి 8000 రూపాయల నగదు తో పాటు క్వింటా బియ్యాన్ని అందించి మిత్రుడి కుటుంబానికి బాసటగా నిలిచారు..ఈ కార్యక్రమంలో దోర్నకల్ నియోజక వర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చలమల్ల కిరణ్, విష్ణు సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు తీసుకొని ఆస్తిని అప్పజెప్పడం లేదని తమ్ముడు ఆవేదన




**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :** తాము సంపాదించిన ఆస్తిని నలుగురి సమక్షంలో పంచుకున్నప్పటికీ, కట్టాల్సిన డబ్బులు కట్టిన తన ఇంటిని కాలు చేయకుండా అన్న వేదిస్తున్నాడని తమ్ముడు మంగళవారం ఆర్మూర్ బస్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల్లోకెళ్తే ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో అంబటి శ్రీకాంత్, తన అన్నతో ఆస్తి పంపకాలు నలుగురి సమక్షంలో జరుపుకున్నామని, 73 లక్షలకు తాము నివసిస్తున్న ఇంటిని తమ్ముడు అప్పటి శ్రీకాంత్ తీసుకొని 70 లక్షల రూపాయలు చెల్లించాలని తెలిపారు. మిగతా మూడు లక్షల రూపాయలను అన్న తీసుకువచ్చిన మధ్యవర్తి వద్ద ఉంచినప్పటికీ సమయం గడిచిన ఇంటిని కాలు చేయకుండా వేధిస్తున్నాడని శ్రీకాంత్ వాపోయారు. తాను చెల్లించిన డబ్బులకు సంబంధించిన అన్ని సాక్షాలను విలేకరుల ముందు ఉంచారు. తాను పారదర్శకంగా ముందుకు వెళుతున్నప్పటికీ తన అన్న భార్య తనను బెదిరించి ఇల్లు రాయించుకున్నారని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నకు ఇష్టం లేకపోతే నేను కట్టిన డబ్బులను చెల్లించి తానే ఆ ఇల్లును ఉ ంచుకోమని చెప్పినప్పటికీ ఏ రకంగానో ముందుకు రావడం లేదని అన్నారు. డబ్బులు కట్టినప్పటికీ ఆస్తిని స్వాధీన పరచడంలో తన వదిన కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ తల్లి అంబటి లక్ష్మి, నిహారిక స్వరూప లు పాల్గొన్నారు

## కుక్క కాటుతో గాయపడ్డ బాలుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**కోదాడ ఏప్రిల్ 29 (సాక్ష్యం)** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని త్రిపురావరం గ్రామంలో వీధి కుక్కల బెడద రోజు రోజుకి బీభత్సం సృష్టిస్తున్నాయి. కాగా వేసవి సెలవు కావడంతో ఆరు బయట ఆడుకుంటున్న క్రిష్ ను వీధి కుక్క తీవ్రంగా గాయపరిచింది. దీంతో విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వేసవికాలం సెలవులు కావడంతో చిన్నారులు ఇంట్లో నుండి బయటికి రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో... మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకట్ రెడ్డి, మండలం మైనార్టీ సేల్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## సీసిఎస్ పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించిన ఎస్పీ




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 29 ,(సాక్ష్యం న్యూస్),** సిసిఎస్ పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అభినందించారు .మంగళవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు ,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను వారికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఆంధ్రా,ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి నగదు రివార్డులు ప్రశంసా పత్రాలను అందజేశారనీ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా, విక్రయించినా, కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు, సిబ్బంది రవి, విజయ్, రామకృష్ణ, భాస్కర్, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భూక్యా రవి రాథోడ్






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భూక్యా రవి రాథోడ్ తనిఖీ చేయడం జరిగింది.ఆసుపత్రి పరిసరాలు, ఫార్మసీ స్టోర్, వాక్సిన్ స్టోర్ మరియు అటెండన్స్ రిజిస్టర్, అవుట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్స్ రికార్డు లు తనిఖీ చేశారు. డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ వేసవిలో మందుల కొరత లేకుండా చూడాలని వాడదేబ్బ తగిలి ఎవరైనా వస్తే వెంటనే ప్రధమ చికిత్స చేసి జిల్లా ఆసుపత్రి కి రిఫర్ చేయలని తెలిపారు. వడదేబ్బ తగలకుండా ప్రతి గ్రామం లో అవగాహనా కలిపించాలని ఓ .ఆర్. ఎస్ .ద్రావణలు అందుబాటులో ఉ ంచుకోవాలని తెలిపారు.వైద్య సిబ్బంది అందరు సమయ పాలనా పాటించాలని, సమయ పాలనా పాటించని సిబ్బంది పై సి సి ఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి,డాక్టర్ స్వామి, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, నర్సింగ్ ఆఫీసర్స్ మమత, చైతన్య, ఫార్మసీ ఆఫీసర్ జ్యోతి, తదితరులు ఉన్నారు

## మృతుడి కుటుంబానికి బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ఆర్థిక సహాయం



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:**కొమురవెల్లి మండలంలో కొమురవెల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి కనకయ్య కొన్ని రోజుల క్రింద మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తించి మృతుడి కుటుంబానికి బిఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి 50%ఎస్త్ర% రైస్ బ్యాగ్స్ అందజేశారు అనంతరం బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి గారు ఫోన్ చేసి వారి కుటుంబంతో మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి నా వంతు ఆర్థిక సాయం అందించాను. ఆపదలో ఉ న్నవారికి నా వంతు సహకారంగా సహాయం అందించడంలో ఎంతో ఆనందం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి ఆంజనేయులు మరియు బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గజ్జె వెంకటేష్ లింగంపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏఎస్ఐ మరణం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (సాక్ష్యం న్యూస్)**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని పీఎస్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న హనుమంతు నాయక్ (58)మంగళవారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఖమ్మంలోనివాసం ఉంటున్న హనుమంత నాయక్ రోజు లాగానే విధులకు హాజరు అయ్యేందుకు సిద్ధమై మరిపెడకు బయలుదేరుతున్నారు. ఈ క్రమంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు సమాచారం.. అందరికీ ఆప్తులుగా పోలీస్ స్టేషన్కు వచ్చేవారిని ఆత్మీయంగా పలకరించే ఏఎస్ఐ హనుమంతు నాయక్ సాబ్ అకాల మరణంమరిపెడ మండల ప్రజలను కలిచివేసింది. ఈరోజు సాయంత్రం తన సొంత గ్రామమైన మర్రిగూడెంలో అంతక్రియలు నిర్వహించారు.

## జర్నలిస్టు లచ్చయ్య పరమర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (సాక్ష్యం న్యూస్)** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రిపోర్టర్ లచ్చయ్య ను మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మరిపెడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామానికి చెందినరిపోర్టర్ జిన్నా లచ్చన్న అతి త్వరగా కోలుకుని ప్రజా ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. మండల కాంగ్రెస్ నాయకులు కొండం దశరథం, గుండ గాని వెంకన్న ,అల్వాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి బిక్షపతి, పొన్నం వినయ్ పరామర్శించారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అందజేత




**సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 29)** ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మండలానికి చెందిన ఐదు ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.మంగళవారం ఠాణాలో ఐదుగురు బాధితులకు ఫోన్లు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.ఏఎస్సై సంగన్న, కానిస్టేబుళ్లు దుర్గాప్రసాద్, తదితరులున్నారు.

## నేడు అక్షయతృతీయ పుణ్యతిథి: శుభకార్యాలకు మంచిదని పండితుల ఉవాచ

**తిరుమల,ఏప్రిల్29(ఆర్ఎన్ఎ):** అక్షయమంటే క్షయం కాని. ఈ రోజు అంటే బుధవారం అక్షయ తృతీయ హిందువులకు చాలా ప్రత్యేకమైన, పవిత్రమైన రోజు. ఈ పండుగను ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడో రోజు వస్తుం. ఈ ఏడాది ఏప్రిల్ 30న వచ్చిం.అక్షయ తృతీయ రోజున వివాహం, గృహప్రవేశం, కొత్త వ్యాపారం లాంటి శుభ కార్యక్రమాలు ప్రారంభించడానికి, దానధర్మాలు చేయడానికి ఉత్తమమైనగా పరిగణిస్తాయ. అక్షతయ తృతీయరోజున చేసే అన్ని మంచి పనులు శాశ్వత ప్రభావాన్ని చూపుతాయి. పురాణాల ప్రకారం ఈ రోజునే శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిని పెళ్లాడాడని ప్రతీతి. పరమశివుడు కుబేరుడిని సంపదలకు సంరక్షకుడిగా నియమించాడు. ఇక, అక్షయ తృతీయ రోజు కేవలం మతపరంగానే ముఖ్యమైనది కాదు. జీవితంలో ఆనందం, శ్రేయస్సు, విజయాన్ని పొందడానికి గొప్ప అవకాశాన్ని కూడా ఇస్తుందని పండితులు చెబుతారు. అయితే, లక్ష్మీదేవి కటాక్షం దక్కాలంటే ఆమెకు ఇష్టమైన మంచి పనులనే చేయాలి. అక్షయ తృతీయ నాడు విష్ణువు, లక్ష్మీ దేవికి ఆచారం ప్రకారం పూజించాలి. అక్షయ తృతీయ రోజున చేసే దానానికి చాలా ప్రాముఖ్యత ఉం. ఆహారం, బట్టలు, బంగారం, ఆవు, గొడుగు మొదలైన వాటిని దానం చేస్తే చాలా శుభప్రదం అంటారు. చేపట్టిన పనులు విజయవంతమై ఫలవంతమైనగా జీవితంలో ఆనందం, శ్రేయస్సు పెరుగుతుందని నమ్ముతారు. అక్షయ తృతీయ రోజున ఏదైనా కొత్త పని చేయడాన్ని శుభప్రదంగా భావిస్తారు. కొత్తగా ఆస్తి లేదా ఇంకేదైనా కొనేందుకు, ఎక్కడైనా పెట్టుబడి పెట్టేందుకు అక్షయ తృతీయ అనుకూలమైన రోజుగా భావిస్తారు.ఈ రోజున బంగారం, వెండి, వాహనం, ఇల్లు లేదా భూమిని కొంటే శు భం కలిగి అదృష్టం నడిచొస్తుందని భావిస్తారు. అందుకే అక్షయ తృతీయ రోజు బంగారం కొనడం ఓ సెటిమెంట్‌గా భావిస్తారు.

## ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

– మిల్లర్లు లోడింగ్, అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 29 ఏప్రిల్** శంకరంపేట ఆర్ మండల కేంద్రంలో రైస్ మిల్, శాలిపేట,అంజా పేట కొనుగోలు కేంద్రాల పరిశీలన మెదక్ ఆర్డీవో రమాదేవిధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, మిల్లర్లు లోడింగ్ అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు.మంగళవారం, జిల్లాలోని శంకరంపేట ఆర్ మండల కేంద్రంలో శాలిపేట, అంజా పేట, గానుగుపహాడ్ గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మెదక్ ఆర్ డి ఓ రమాదేవి సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ.. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని, కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి, కావాల్సిన తేమ శాతానికి రాగానే కాంటా పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు ఆర్డీవో రమాదేవికి వివరించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అంతకుముందు రైస్ మిల్లును సందర్శించి ధాన్యం లోడింగ్ అన్ లోడింగ్ స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు ఈ పర్యటనలో ఆర్డీవో వెంట తాసిల్దార్ మన్నన్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు ఆదేశం



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 29** ఏప్రిల్ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత జిల్లా స్థాయి నెలవారి సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనదని,మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాలలో 18 నుంచి 45 సంవత్సరాల లోపు వారే ఎక్కువగా చనిపోతున్నారని, వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే 161, 44, 165%ఐ,765ఐస్త్ర% పై పోలీస్ శాఖ అధికారుల ద్వారా కనుగొన్న బ్లాక్ స్పాట్ల వద్ద రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణకు పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. రహదారుల పై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేసినట్లు వివరించారు ,కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జీబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు, తమ వాహనం ఎంత వేగంతో వెళ్తున్నది వాహన చోదకున్ని అలెర్ట్ చేసేలా రోడ్లపై వేగాన్ని సూచించే డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు పురోగతిపై నేషనల్ హైవే పోలీస్ ఆర్ అండ్ బి అధికారులతో చర్చించారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్ , డీఎస్పీ ప్రసన్న కుమార్ , నేషనల్ హైవే, కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్లు పోలీస్ , ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జైలులో సౌకర్యాలు మృగ్యం

– కనీస వసతులు కల్పించడం లేదు – కోర్టు దృష్టికి తెచ్చిన పిఎస్ఆర్

**విజయవాడ,ఏప్రిల్29(సాక్ష్యం):** విజయవాడ జిల్లా జైల్లో తనకు మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదని కోర్టుకి సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు తెలిపారు. పూజకు పుస్తకాలు, పెట్టుకోవటానికి బొట్టు ఇవ్వటం లేదని జడ్జికి చెప్పారు. తాను విచారణకు సహకరిస్తున్నానని, మరోసారి కస్టడీకి తీసుకున్నా సహకరిస్తానన్నారు. జైల్లో తాను వెళ్లిన తర్వాత తన కారణంగా వేరే వారికి కూడా సౌకర్యాలు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను జైలుకి వెళ్లిన తొలి రోజున టీవీ ఉందని, వాకింగ్ వెళ్లి వచ్చేసరికి టీవీ లేదని కోర్టుకి పీఎస్ఆర్ తెలిపారు. ఈ సదుపాయాలపై పిటిషన్ వేరేగా దాఖలు చేసుకోవాలని జడ్జి సూచించారు. కస్టడీలో ఇబ్బంది పెట్టరా? అని ప్రశ్నించగా.. లేదని పీఎస్ఆర్ బదులిచ్చారు. పీఎస్ఆర్‌ను కోర్టు నుంచి జైలుకు తరలించారు. ముంబై నటి కాదంబరీ జెత్వానీ, ఆమె తల్లిదండ్రులను అక్రమంగా నిర్బంధించిన కేసులో అరెస్టయిన పీఎస్ఆర్ ఆంజనేయులు.. ప్రస్తుతం సీఐడీ రిమాండ్‌లో ఉన్నారు. సీఐడీ అధికారులు మూడో రోజు ఆయనను కస్టడీలోకి తీసుకున్నారు. ఈరోజు విజయవాడ జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు అనంతరం సీఐడీ ఏఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో పీఎస్ఆర్‌ను విచారిస్తున్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుమారు ఆరు గంటల పాటు సీఐడీ అధికారులు ప్రశ్నించారు. 80కి పైగా ప్రశ్నలు అడిగినా సూటిగా సమాధానం చెప్పలేదు.

## పహల్గాం దాడిపై పార్లమెంటులో చర్చిద్దాం

సభలను అత్యవసరంగా సమావేశ పర్చండి – ప్రాని మోడీకి కాంగ్రెస్ అగ్రనేతల లేఖ



**న్యూఢిల్లీ,ఏప్రిల్29(సాక్ష్యం):** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరిం. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఎల్లప్పుడూ కలిసి నిలబడతామని చూపించాలని లేఖలో రాహుల్ కోరారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంకి నివాళులర్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారత పార్లమెంటు సాక్షిగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని లేఖలో తెలిపారు. కాగా.. పహల్గామ్ దాడి జరిగిన వెంటనే తర్వాతి రోజు సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం కూడా చేశారు. భారత ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తాము మద్దతుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ– సమావేశం నిర్ణయం తీసుకుం. ఆ తరువాత జరిగిన అఖిల పక్ష సమావేశానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు– అన్ని పార్టీల నేతలు హాజరయ్యారు. ఆ సమావేశంలో భారత ప్రభుత్వం చేపట్టే చర్యలన్నింటికీ మద్దతుగా ఉంటామని, వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అయితే ఆ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుబట్టారు. టు–వంటి ముఖ్యమైన సమావేశానికి ప్రధాని మోదీ వచ్చి అక్కడ జరిగిన సంఘటనలను వివరించి ఉంటే బాగుండేదని, ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ పార్లమెంటు– సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎంసీ నేత సుధీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ కూడా ఈ దాడి ఘటన భద్రతా లోపాలను చూపిస్తోందని.. ఈ క్రమంలో భద్రతా లోపాలు ఎందుకు జరిగాయి.. వాటిని ఏ విధంగా సరిచేస్తున్నారు అనే దానిపై ప్రధాని మోదీ జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఉగ్రవాదంపై దేశం ఏకమైందని.. ప్రపంచానికి సందేశం ఇవ్వడానికి పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని లేఖలో కోరారు. ఉగ్రవాద దాడుల ఫలితంగా ఉత్పన్నమయ్యే పరిస్థితిని ఎదుర్కోవడానికి సమిష్టి సంకల్పాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.అయితే బైసరన్ లోయ తెరిచిన విషయం తమకు తెలియదని కేంద్రం తెలిపిం. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమేనని ఎంపీ సుప్రియా సూలే పేర్కొన్నారు.

## పదవి విరమణ చేసిన తిరుమలగిరి ఎమ్మార్వో



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏప్రిల్ 29 (సాక్ష్యం న్యూస్)** తిరుమలగిరి ఎమ్మార్వో అశోక్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఎమ్మార్వో అశోక్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశోక్ కుమార్ తన పదవీకాలంలో నీతి, నిజాయితీ తో పనిచేశారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నారని, ఎమ్మెల్యే అన్నారు. మొదటి సారి ఎమ్మెల్యే అయిన తనకు ఎమ్మార్వో ఎంతో సహకారం అందించారని అన్నారు. రిటైర్ అయినా కూడా ఆయన అనుభవాన్ని అవసరమైన చోట ఉ పయోగించుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. ఇన్నేళ్లు ఉద్యోగబాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ తరువాత జీవితాన్ని ఆరోగ్యంగా, కుటుంబంతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, ఎమ్మార్వో పాండునాయక్, హైదరాబాద్ డిఆర్ఓ వెంకటాచారి, ఆర్డివో రామకృష్ణతో పాటు పలు మండలాల ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ 27 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**అల్వాల్ , ఏప్రిల్ 19 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ 27వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అల్వాల్ లో అయన నివాసం లో జరిగిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా చండీయాగము నిర్వహించారు. కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురోహితులు వేదమంత్రాలతో రాజ్ జితేందర్ నాథ్ దంపతులను ఆశీర్వదించారు.

## శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు!



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** సోంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగినట్లు 15వ విడత సామాజికతానికి లో వెల్లి పడింది. 01-04-2004 నుండి 31-03-2025. వరకు సామాజిక తనిఖీ జరిగినట్లు వెల్లడించారు. ఉపాధిహామీ కూలీల వేతనాలు. 62678148, మెటీరియల్ ఖర్చు 2622589. మొత్తం పి ఆర్ ఎక్స్పెండిచర్, 2307006. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రికవరీ అమౌంట్ 290093. పెనాల్టీ అమౌంట్ 32000. జరిగిందని సామాజిక నివేదిక అధికారులు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ గ్రామీణ అభివృద్ధి అధికారి రంగాచార్యులు, విజిలెన్స్ అధికారి శ్రీహరి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి సంపత్ కుమార్, హెచ్ ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, సీనియర్ పార్టీ కంట్రోల్ అధికారులు జ్యోతి అరుణ, ఎంపీడీవో నాగేశ్వర్, ఏపీవో అనిల్ కుమార్, ఎస్ టి ఎం అంజాగౌడ్, ఎస్ఆర్పి నర్సయ్య. వివిధ గ్రామాల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు. కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## నలుగురు ముష్కరుల్లో ఒకడి గుర్తింపు

షహీమ్ మూసా పారా కమెండాగా గుర్తింపు
లష్కరే తోయిబాతో చేతులు కలిపి దాడికికుట్ర
మిర్ని దాడులు జరగకుండా అప్రమత్తం అయిన సైన్యం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (సాక్ష్యం న్యూస్)** పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలిం. దీంతో పాక్ సైన్యం కనుసన్నల్లోనే దాడులు జరుగుతున్నాయని రుజువయ్యిం. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెంన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడిం చాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు పేర్కొన్నాయి. ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మం స్థానికులను ఇప్పటికే భారత సైన్యం అదుపులోకి తీసుకొం. వీరిలో 15 మం ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. దీనిని బట్టి పాక్ కుతంత్రాలను గమనించవచ్చు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని దర్యాప్తు బృందానికి చెంన ఓ అధికారి పత్రికలకు వెల్లడించారు. ఈనేపథ్యంలో ఉగ్రవాదులకు, పాక్ సైన్యానికి మధ్య ఉన్న సంబంధాలను ఇ తెలియజేస్తోందన్నారు. పాక్ పారా కమాండోలు అత్యాధునిక శిక్షణ పొందుతున్నారు. వీరు సంప్రదా యేతర యుద్ధతంత్రం, కోవర్ట్ ఆపరేషన్లలో ట్టలు. శిక్షణలో వీరిని మానసికంగా.. శారీరకంగా బలోపేతం చేస్తారు. దీంతోపాటు– యుద్ధరంగంలో ఎత్తుగడలు కూడా నేర్పిస్తారు. వీరు అత్యాధునిక ఆయుధాల వినియోగంలోను, నేరుగా చేతులతో పోరాడటంలోను నిపుణులు. ఈ దాడిలో పాల్గొన్న వారిలో కొందరు గతంలో గగన్‌నగర్, గదర్‌బాల్ అడవుల్లో ఆరుగురు స్థానికేతరులు, ఒక డాక్టర్‌ను, ఇద్దరు సైనిక పోర్టర్లను హత్య చేసిన ఘటనల్లో పాల్గొన్నారు. మూసా మాత్రం ఈ మూడు దాడుల్లోను పాల్గొన్నాడు. ఇక జునైద్‌భట్, అర్బాజ్ మిర్ కూడా పాక్‌లో శిక్షణ పొందినట్లు– గుర్తించారు. పహల్గాంకు చేరుకునేందుకు దాదాపు 22 గంటల పాటు ట్రెక్కింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ప్రణాళికను అమలుచేసేందుకు కోకెర్నాగ్ అడవుల నుంచి బైసరన్ లోయ వరకు కాలి నడకన వచ్చినట్లు తెలుస్తోం. ఈ విషయమే ఉగ్రమూకకు సైనిక శిక్షణ లభించిన అంశాన్ని తెలియ జేస్తోం. ఇప్పటికే ఈ మూకను భారత సైన్యం వేటాడుతోం. నాలుగుసార్లు త్రుటిలో వారు భద్రతా దళాల నుంచి తప్పించుకొన్నారు. మరికొన్ని రోజుల్లో దొరకవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో వారిని కనుగొనేందుకు అడవుల్లో గాస్తున్నారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత భారత భద్రతా బలగాలు అప్రమత్త మయ్యాయి. ముష్కరులను పట్టుకునేందుకు గాంపు చర్యలను ముమ్మరం చేశాయి. పహల్గామ్ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోం. ఈ ఘటనకు సంబంధించిన పలు వీడియోలు, సమాచారం అందడంతో వాటి ఆధారంగా.. ఉగ్రవాదులను గుర్తించడానికి విచారణను వేగవంతం చేసిం. ఇందులోభాగంగా ఉగ్రదాడి ప్రదేశంలో సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ సమయంలో ఉన్న పర్యాటకులు, స్థానిక ప్రజలను ప్రశ్నిస్తున్నారు. అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో కశ్మీర్‌లో మరిన్ని ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. పహల్గాం దాడి అనంతరం కశ్మీరీ లోయలో స్లీపర్‌సెల్స్ యాక్టివేట్ అయినట్లు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాదుల ఇళ్లను సైన్యం పేల్చేస్తుండడంతో దానికి ప్రతీకారంగా వారు పెద్దఎత్తున దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు– తమకు సమాచారం అందిందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని..ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే భద్రతా బలగాలకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. దీంతో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో 48 కేంద్రాలను మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిం. కశ్మీర్‌లోని ప్రధాన ప్రదేశాలు గుల్మార్గ్, సోనామార్గ్ దాల్ లేక్ ప్రాంతాలతో సహా పలు సున్నితమైన పర్యాటక ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించాయి. ఏప్రిల్ 22న పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దీంతో అక్కడినుంచి పర్యాటకులను ప్రత్యేక విమానాల్లో తరలించి.. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం మళ్లీ పర్యాటకులు కశ్మీర్‌కు వస్తున్న నేపథ్యంలో నిఘా వర్గాలు తాజా హెచ్చరికలు చేశాయి.

## మతం పేరుతో చంపేస్తుంటే చూస్తూఊరుకోవాలా ?

– కాశ్మీర్ ఘటన క్షమించరాని నేరం – ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదు

– మధుసూధన్ రావు కుటుంబానికి 50 లక్షల సాయం మృతులకు జనసేన పక్షాన సంతాపం – కఠిన చర్యలే మందు అన్న పవన్ కళ్యాణ్

**మంగళగిరి,ఏప్రిల్29(సాక్ష్యం)** కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఊచకోత ఘటన జరిగిందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సంఇదేనని, అందుకు ఎంతటి కఠినమైన చర్యనైనా తీసుకోవాల్సిందేనని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులకు జనసేన సంతాపం ప్రకటించిం. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ– సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన



దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. షికారుకు వచ్చినట్లు– వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు. ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే... మన మరణానికి ఒక అర్థం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# వైభవ్‌కు ద్రావిడ్, లక్ష్మణ్ తోడ్పాడు



**అతి పిన్న వయసులో ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇవ్వడం తోనే రికార్డుల వేట మొదలుపెట్టాడు రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీ. గుజరాత్ టైటాన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ 101 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 35 బంతుల్లోనే అద్భుత శతకం సాధించి ఔరా అనిపించాడు.**

వైభవ్ సూర్యవంశీ ఇంతటి పేరు సాధించడం, గుర్తింపు దక్కించుకోవడంలో ఇద్దరి కృషి దాగి ఉంది. వైభవ్ విజయం వెనుక రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్, సన్ రైజర్స్ మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్ తోడ్పాడు ఉంది. %ఖూా%లో డెబ్యూ మ్యాచ్‌లోనే వైభవ్ సూర్యవంశి సిక్స్ తో కెరీర్ మొదలుపెట్టాడు. విధ్వంసక ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. మొన్న అరంగేట్రంలో తొలి బంతికే సిక్స్ కొట్టిన చిచ్చరపిడుగు 34 పరుగులు చేసి ఔటయ్యాడు. అంతకుముందు అండర్-19 టోర్నమెంట్‌లో అవకాశం దక్కిన సమయంలో తొలి మ్యాచ్ అనంతరం ఆనంద భాష్పాలు రాల్చాడు. వైభవ్ సూర్యవంశీ టాలెంట్ మొదట గుర్తించింది వీవీఎస్ లక్ష్మణ్. .అండర్-19 వన్డే ఛాలెంజర్ టోర్నమెంట్‌లో ఇండియా %దీ% జట్టు తరపున ఆడుతూ 36 పరుగులు చేసి వైభవ్ సూర్యవంశీ ఔటయ్యాక భావోద్వేగానికి లోనయ్యాడు, డ్రెస్సింగ్ రూమ్‌లో కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఆ సమయంలో వీవీఎస్ లక్ష్మణ్ యువ సంచలనం వైభవ్ ను కలిసి మాట్లాడాడు. క్రికెటర్ ఎలా ఉండాలి, అతడి నుంచి జట్టు ఏం కోరుకుంటుందో చెప్పాడు. వైభవ్ కోచ్ మనోజ్ ఓజా స్పోర్ట్‌స్టార్‌తో ఇలా ఉన్నారు.
వైభవ్ ఆ మ్యాచ్‌లో వైభవ్ 36 పరుగులకు ఔట్ అయ్యాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఏడుస్తున్నప్పుడు వీవీఎస్ లక్ష్మణ్ అతన్ని చూసి ఓదార్చాడు. మేం కేవలం పరుగులు చేయడం మాత్రమే కాదు, దీర్ఘకాలం ఆడే నైపుణ్యం ఉన్న ఆటగాళ్ల గురించి నిత్యం అన్వేషిస్తుంటాం అని చెప్పాడు. మంచి నైపుణ్యం ఉందని, సామర్థ్యాన్ని మెరుగు పరుగుకోవాలని సూచించాడు. త్వరలోనే %దీజజ×% నుంచి సీనియర్ జట్టుకు అవకాశం లభిస్తుందని వైభవ్ కు కాన్ఫిడెన్స్ ఇచ్చాడు. అండర్ 19 ఆడే టైంలో వైభవ్ వయసు కేవలం 13ఏళ్లే. దాంతో నెక్ట్స్ లెవల్ కి వెళ్లటానికి ఇబ్బందులు ఎదురవుతుంటే అప్పుడు నేషనల్ క్రికెట్ అకాడమీ ఛైర్మన్ లక్ష్మణ్ దృష్టికి తీసుకువెళ్లారు కోచ్ బ్రజేష్ ఝా. అదే అతడికి టర్నింగ్ పాయింట్ అయింది. రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు బాలుడు వైభవ్ సూర్యవంశి పేరును వీవీఎస్ లక్ష్మణ్ సిఫార్సు చేశాడు. మంచి టాలెంటెడ్ అని, సానపెడితే మరింత ఎదుగుతాడని.. అవకాశం ఇవ్వాలని సూచించాడు. లక్ష్మణ్ మాటలను పరిగణనలోకి తీసుకున్న ద్రావిడ్.. వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ వీడియోలు, షాట్ సెలక్షన్ గమనించారు. గత ఏడాది చివర్లో జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో వైభవ్ సూర్యవంశీని రాజస్తాన్ రాయల్స్ కొనుగోలు చేయడానికి ఒప్పించాడు. వైభవ్ ప్రారంభ మ్యాచ్‌లలో ఆడలేదు, అతనికి మొదటి అవకాశం ఎప్పుడిస్తారు అనే దానిపై ద్రవిడ్ స్పందించాడు. "వైభవ్ మ్యాచ్ ఆడటం లేదు కానీ, మ్యాచ్ కోసం మంచి శిక్షణ తీసుకుంటున్నాడు. టాలెంట్ ఉన్న క్రికెటర్ గా ఎదుగుతాడు. పెద్ద క్రికెట్ వాతావరణానికి అలవాటు పడుతున్నాడు. అతడికి మరికొంత సమయం ఇస్తున్నాం. త్వరలోనే వైభవ్ మ్యాచ్ ఆడతాడని ద్రావిడ్ ఇటీవల చెప్పారు. సరైన సమయం చూసి అతడ్ని ప్లేయింగ్ 11కి సెలక్ట్ చేస్తాం. ఈ విషయంలో మాకు ఏ భయం, సందేహం లేదు. టీం కోసం ఎలా ఆడాలి, పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ద్రావిడ్ నుంచి శిక్షణ తీసుకున్న వైభవ్ రాజస్థాన్ టీం తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. 14 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని రాజస్థాన్ రాయల్స్ 1.1 కోట్ల రూపాయలకు వేలంలో తీసుకుంది. ఇటీవల తుది జట్టులో ఛాన్స్ కాగా, టోర్నమెంట్‌లో ఆడిన 3 మ్యాచ్‌లలో మొత్తం 151 పరుగులు చేశాడు.
%ఖూా% చరిత్రలో అత్యంత వేగంగా శతకం చేసిన రెండో బ్యాటర్ గా, భారత్ నుంచి ఫాస్టెస్ట్ సెంచరీ బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. సోమవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ లో భారీ టార్గెట్ ముందున్నా కేవలం 35 బంతుల్లో శతకం సాధించి ఔరా అనిపించాడు.

# వైభవ్ ఖాతాలో పలు ప్రపంచ రికార్డులు

టైటాన్స్ పై మెరుపు సెంచరీ సాధించిన రాజస్థాన్ రాయల్స్ టీనేజర్ వైభవ్ సూర్యవంశీ (38 బంతుల్లో 101, 7 ఫోర్లు, 11 సిక్సర్లు) పలు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టాడు. టీ20 ఫార్మాట్లో అత్యంత పిన్న వయసులో సెంచరీ చేసిన ప్లేయర్ గా నిలిచాడు. గుజరాత్ పై 14 ఏళ్ల 32 రోజుల వయసులో సెంచరీ చేసిన వైభవ్.. గతంలో ఇండియాకే చెందిన విజయ్ జోల్ (18 ఏళ్ల 118 రోజులు) పేరిట ఉన్న రికార్డును తిరగ రాశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో భాగంగా మహారాష్ట్ర తరపున విజయ్ ఈ సెంచరీని సాధించాడు. భారీ తేడాతో ఈ రికార్డును వైభవ్ కొల్లగొట్టడం విశేషం. దాదాపు 4 ఏళ్ల 86 రోజుల తేడాతో ఈ రికార్డ్నును తన కైవసం చేసుకున్నాడు. అలాగే ఐపీఎల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఇండియన్ ప్లేయర్ గాను వైభవ్ రికార్డులకెక్కాడు. కేవలం 35 బంతుల్లో సెంచరీ చేసిన వైభవ్.. గతంలో యూసుఫ్ పఠాన్ (37 బాల్స్) ముంబై ఇండియన్స్ పై చేసిన రికార్డును తిరగ రాశాడు. ఓవరాల్ గా ఈ అత్యంత ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది. ఇక ఐపీఎల్లో అత్యంత పిన్న వయస్కులో సెంచరీ చేసిన రికార్డును కూడా వైభవ్ తన ఖాతాలో వేసుకున్నాడు. గతంలో ఈ రికార్డు మనీశ్ పాండే (19 ఏళ్ల 253 రోజులు) పేరిట ఉండేది. తాజా ప్రదర్శనతో ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే టీ20ల్లో ఫిఫ్టీ చేసిన యంగెస్ట్ ప్లేయర్ గాను రికార్డులకెక్కాడు. గతంలో ఈ రికార్డు అఫ్గానిస్థాన్ మాజీ కెప్టెన్ మహ్మద్ నబీ కుమారుడు మసన్ ఐసాకిల్ పేరిట ఉండేది. తను 15 ఏళ్ల 360 రోజుల వయసులో ఆఫ్గాన్ లోకల్ లీగ్ అయిన స్పాగీజా లీగ్ లో ఈ రికార్డును నమోదు చేశాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సూర్యవంశీ.. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో ఒక్కసారిగా టాప్ గేర్ లోకి వెళ్లాడు. వెటరన్ ఇషాంత్ శర్మ బౌలింగ్ లో ఏకంగా 28 పరుగులు సాధించాడు. ఇందులో మూడు



సిక్సర్లు, 2 ఫోర్లు ఉండటం విశేషం. ఇక ఆ 10వ ఓవర్ వేసిన అరంగేట్ర ఆటగాడు కరీం జనత్ వేసిన ఓవర్లో ఏకంగా 30 పరుగులు పిండుకున్నాడు. ఇక 35 బంతుల్లో సెంచరీ చేశాక ఆఖరికి ప్రసిధ్ కృష్ణకు వికెట్ సమర్పించుకున్నాడు. మొత్తం మీద ఈ మ్యాచ్ ద్వారా రాయల్స్ తిరిగి విజయాల బాట పట్టింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 209 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (50 బంతుల్లో 84, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. మహీషా తీక్షణకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం సూర్యవంశీ జోరుతో ఛేదనలో రాయల్స్ కేవలం 15.5 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగులు చేసి సునాయాస విజయం సాధించింది.



## ముంబైను చూసి మిగతా జట్లు భయపడాల్సిందే!

### మాజీ భారత స్పిన్నర్ పియూష్ చావ్లా

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తన శక్తిమంతమైన ఆటతీరుతో మళ్లీ సంచలనం సృష్టిస్తోంది. వాంఖడే స్టేడియంలో జరిగిన 45వ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 54 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ (%ూూ+%) పై ఘన విజయం సాధించి, వరుసగా ఐదవ విజయం నమోదు చేసింది. ఈ విజయంతో వారు పాయింట్ల పట్టికలో మూడవ స్థానానికి దూసుకెళ్లారు. ఈ విజయాల పరంపర మిగతా జట్లపై ఒత్తిడిని పెంచుతుందని మాజీ భారత స్పిన్నర్ పియూష్ చావ్లా అభిప్రాయపడ్డాడు. ఆయన తన వ్యాఖ్యల్లో ముంబై జట్టును పొగడ్తలతో ముంచెత్తుతూ, "ప్రతి జట్టు ముంబై ఇండియన్స్‌ను చూసి భయపడాలి," అని తేల్చిచెప్పాడు.జియో హాట్‌స్టార్‌లో మాట్లాడుతూ చావ్లా, ముంబై ఇండియన్స్ జట్టులో మొదటి నుండి పదకొండవ నంబర్ వరకు మ్యాచ్ విన్నింగ్ సామర్థ్యం ఉన్న ఆటగాళ్లు ఉన్నారని అన్నారు. ముఖ్యంగా ర్యాన్ రికెల్టన్ హాఫ్ సెంచరీపై ప్రశంసలు కురిపిస్తూ, జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ 'ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్'గా ఎలా ప్రభావం చూపించాడో వివరించాడు. అలాగే విల్ జాక్స్ రెండు కీలక వికెట్లు తీసి మ్యాచ్‌పై నిర్ణయాత్మక మలుపు తిప్పిన విధానాన్ని కూడా ప్రస్తావించాడు. "బుమ్రా వంటి ఆటగాడు ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చి, ఆ తర్వాత జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తే, ఆ జట్టు మామూలు జట్టు కాదు," అంటూ చావ్లా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.హార్దిక్ పాండ్యా నాయకత్వంలోని ముంబై ఇండియన్స్ ఇప్పుడు సరైన సమయంలో టోర్నమెంట్‌లో తళుక్కుమంటోంది. చావ్లా ప్రకారం, ఈ జట్టు అన్నింటి కంటే ముందు గెలవడం ఎలా అనే విషయాన్ని తెలుసుకుంటోంది. అతని మాటల్లో, "హార్దిక్ చేస్తున్నది జట్టుకు కలిసొస్తోంది. ఆ ప్లేయింగ్ %శ×%లో చాలా మంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. ముంబై ఇండియన్స్ రోల్‌లో ఉన్నప్పుడు, మిగతా జట్లు వారిని చూసి భయపడాల్సిందే." ఇది మాత్రమే కాదు, గత రెండు మ్యాచ్‌లలో రోహిత్ శర్మ కూడా తన అనుభవంతో మంచి శురువు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం ముంబై ఇండియన్స్ ఆరు విజయాలు, నాలుగు ఓటములతో 10 జట్లలో మూడవ స్థానంలో ఉంది. ఇప్పుడు వారు మే 1న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌ను ఎదుర్కొననున్నారు. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుండగా, ముంబై ఇంకొక విజయంతో తమ గెలుపు పరంపర కొనసాగించాలనుకుంటోంది. వారి ప్రస్తుత ఫామ్, ఆటగాళ్ల సానుకూల స్థితిగతులు చూస్తే, మిగతా జట్లకు ఇది నిజమైన పరీక్షగా మారనుంది.



## శ్రీవారి సేవలో టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్

టీమిండియా మాజీ పేసర్ శ్రీశాంత్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నాడు శ్రీశాంత్. ఈ సందర్భంగా ఆలయంలోని వేద పండితులు శ్రీశాంత్ కుటుంబ సభ్యులకు వేదశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే పట్టు వస్త్రాలతో శ్రీశాంత్ దంపతులను సత్కరించారు. ఇక దర్శనానంతరం బయటకు వచ్చిన శ్రీశాంత్ తో ఫొటోలు దిగేందుకు భక్తులు పోటీ పడ్డారు.ఇక ఆలయం వెలుపల శ్రీశాంత్ మీడియాతో మాట్లాడుతూ%ొ% కుటుంబ సభ్యులతో . శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నాడు.ఇక ఐపీఎల్-2025పై స్పందిస్తూ చిన్న వయస్సులో వైభవ్ సూర్య వంశి అద్భుతమైన రీతిలో పరుగులు సాధిస్తున్నారని ప్రశంసలు కురిపించాడు. కామెంట్రీ బాక్స్ నుంచి ఆ మ్యాచ్ చూస్తూ ఉండటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నాడు శ్రీశాంత్.





# మహిళల ట్రై సిరీస్ లో భారత్ వరుసగా రెండో విజయం

మహిళల ట్రై సిరీస్‌లో భారత్ వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మంగళవారం సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 15 పరుగుల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 277 పరుగుల ఛేదనలో సౌతాఫ్రికా 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌటైంది. తంజీమ్ బ్రిట్స్ (101) సెంచరీ వృథా అయ్యింది. టీమ్ఇండియా బౌలర్లలో స్నేహ్ రానా 5 వికెట్లతో సఫారీ జట్టును శాసించింది. అరుంధతి, చరని, దీప్తి శర్మ, తలో 1 వికెట్ దక్కించుకున్నారు.ఛేదనను సౌతాఫ్రికా ఘనంగా ఆరంభించింది. ఓపెనర్లు లారా (43), తంజీమ్ (109) తొలి వికెట్‌కు 140 పరుగులు జోడించారు. ఈ దశలో ఆశల్లేని స్థితిలోంచి భారత్ బౌన్స్ బ్యాక్ అయ్యింది. లారాను దీప్తి శర్మ పెవిలియన్ చేర్చి టీమ్ఇండియాకు తొలి బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత స్నేహ్ రానా సౌతాఫ్రికాను బ్యాటింగ్‌ను కుప్ప కూల్చింది. ఏకంగా ఐదు వికెట్లు దక్కించుకుంది. భారీ భాగస్వామ్యాలు నెలకొల్పకుండా చూసుకున్న బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి భారత్‌కు సంచలన విజయం అందించారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రతీకా రావల్ (78) ఫామ్ కొనసాగిస్తూ మరో హాఫ్ సెంచరీ చేసింది. హర్మన్ ప్రీత్ (41), జెమీమా (41), స్మృతి మంధాన (36), హర్లీన్ (29), రిచా ఘోష్ (24) రాణించారు. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 2, ఖానా, క్లాస్, డి క్లెర్క్, అన్నెరీ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.ఈ సిరీస్‌లో టీమ్ఇండియా ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గింది. తాజా విజయంతో భారత్ పట్టికలో 4 పాయింట్లతో టాప్‌లో ఉంది. తదుపరి మ్యాచ్ మే 04న శ్రీలంకతో తలపడాల్సి ఉంది.

# పృథ్వీషా ఐకాన్ ప్లేయర్‌గా ఎంపిక

పృథ్వీషా.. ఒకప్పుడు టీమిండియా రైజింగ్ స్టార్‌గా పరిగణించబడ్డాడు. రాబోయే రోజుల్లో పృథ్వీషా భారత జట్టుకు కీలక బ్యాటర్ అవుతాడని.. భారత జట్టుకు కూడా నాయకత్వం వహిస్తాడని భావించారు. కానీ పేలవమైన ఫామ్, ఫిట్‌నెస్ పృథ్వీని వెనక్కి లాగేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో పృథ్వీ షాను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. కానీ ఇప్పుడు మరో లీగ్ పృథ్వీ షాకు మద్దతు ఇచ్చింది. ఆ లీగ్ అతడిని ఏకంగా ఐకాన్ ప్లేయర్‌గా మార్చింది. ప్రస్తుతం దేశంలో ఐపీఎల్ తరహాలో ప్రతి రాష్ట్రం టీ20 లీగ్‌లను నిర్వహిస్తున్నాయి. ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా ఒక టీ20 లీగ్ ను నిర్వహిస్తోంది. దీన్ని ముంబై టీ20 లీగ్ అని పిలుస్తారు. ఈ లీగ్ మూడో సీజన్ ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ తర్వాత ప్రారంభమవుతుంది.
పృథ్వీషా ఈ లీగ్ ఐకాన్ ప్లేయర్‌గా ఎంపికయ్యాడు.ముంబై టీ20 లీగ్‌లో మొత్తం 8 మంది ఆటగాళ్లను ఐకాన్ ప్లేయర్లుగా ఎంపిక చేశారు. ఇందులో పృథ్వీషాతో పాటు సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్, అజింక్యా రహానే, సర్ఫరాజ్ ఖాన్, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, తుషార్ దేశ్ పాండే పేర్లు ఉన్నాయి. ఈ లీగ్‌లో 8 ఫ్రాంచైజీలు ఉన్నాయి. ప్రతి ఫ్రాంచైజీ తన కోసం ఒక ఐకాన్ ఆటగాడిని ఎంచుకుంటుంది. ఈ లీగ్ వేలం తేదీలను ముంబై క్రికెట్ అసోసియేషన్ త్వరలో ప్రకటించనుంది. ఈ లీగ్ ఆరు సంవత్సరాల తర్వాత తిరిగి వస్తోంది. ఇది మూడో సీజన్ కావడం గమనార్హం. లీగ్ చివరి సీజన్ కొవిడ్ కంటే ముందే జరిగింది. ఈ లీగ్‌లో చాలా మంది కళ్లు పృథ్వీషా పైనే ఉంటాయి. పృథ్వీషా టీమిండియాలోకి తిరిగి రావాలని కోరుకుంటున్నాడు. ఈ లీగ్ పృథ్వీషాకు తన కెరీర్ ప్రారంభ రోజుల్లో కనిపించిన ప్రతిభ ఇంకా ఉందని నిరూపించుకోవడానికి అవకాశం ఇస్తుంది. పృథ్వీషాకు టీమిండియాలోకి తిరిగి రావాలంటే అంత సులభమేమీ కాదు. కానీ అతడికి ఇంకా తలుపులు పూర్తిగా మూసుకుపోలేదు. కానీ పృథ్వీషా తిరిగి రావాలంటే అసాధారణంగా రాణించాల్సి ఉంటుంది. అప్పుడే మళ్లీ టీమిండియాలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. ముంబై టీ20 లీగ్ మే 26 నుంచి జూన్ 8 వరకు వాంఖడే స్టేడియంలో నిర్వహించబడుతుంది.

# సింగిల్ ఈ సమ్మర్ లో ఫ్యామిలీ అంతా కలసి థియేటర్స్ లో పగలబడి నవ్వుతూ ఎంజాయ్ చేసే సినిమా

**ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్**

**#సింగిల్ ఇంటిల్లపాదిని కడుపుబ్బా నవ్వించాలనే టార్గెట్ తో చేసిన సినిమా. మే9న ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు: హీరో శ్రీవిష్ణు**

**అల్లు అరవింద్ ప్రజెంట్స్, శ్రీ విష్ణు, కార్తీక్ రాజు, గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ '#సింగిల్' హిలేరియస్ ప్యాక్డ్ ట్రైలర్ లాంచ్**

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ మరియు ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈరోజు ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

ట్రైలర్ ఒక హ్యూమరస్ నోట్ తో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు ఒక అమ్మాయి మనసుని గెలుచుకోవడానికి మూడు గోల్డెన్ టిప్స్ ఇస్తాడు. అమ్మాయిలు " గుడ్ బాయ్స్ " ని ఇష్టపడతారని చెబుతాడు. తరువాత "బ్యాడ్ బాయ్ యాటిట్యూడ్" వస్తుంది. చివరగా, టిప్ నంబర్ త్రీ "మాస్ వాయిస్" కన్సింగ్ వర్డ్స్ , ఆల్ఫా మేల్ డామినెన్స్. శ్రీవిష్ణు పూర్వ (కేతిక శర్మ) అనే అమ్మాయిని ఇష్టపడినప్పుడు, మరొక అమ్మాయి హరిణి (ఇవానా) అతనిపై ప్రేమ చూపిస్తుంది, ఇది ట్రైయాంగిల్ లవ్ స్టొరీ కి స్టేజ్ ని సెట్ చేస్తోంది.

ట్రైలర్ హిలేరియస్ ఎంటర్ టైన్మెంట్ ని ప్రామిస్ చేస్తోంది. కామెడీ, రొమాన్స్, లైటర్ డ్రామా బ్లెండ్ ని అందిస్తోంది. ఈ మూవీ యూత్ కు, ముఖ్యంగా సింగిల్స్, కుటుంబ ప్రేక్షకులకు సమానంగా నచ్చేలా చూసుకున్నాడు డైరెక్టర్ కార్తీక్ రాజు.

శ్రీ విష్ణు తనను కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ అని ఎందుకు పరిగణిస్తారో మరోసారి నిరూపించాడు. అతని కామిక్ టైమింగ్ అదిరిపోయింది. కేతిక శర్మ, ఇవానా పాత్రలు ఆకట్టుకున్నాయి. వెన్నెల కిషోర్ తన అద్భుతమైన డైలాగ్ డెలివరీతో హ్యూమర్ ని ఎలివేట్ చేశాడు

ఆర్. వేల్‌రాజ్ సినిమాటోగ్రఫీ చిత్రానికి రిచ్ విజువల్స్ ని అందించగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం హ్యూమర్ టోన్ పెంచుతుంది. ప్రవీణ్ కెఎల్ ఎడిటింగ్ ఎడిటర్ కాగా, చంద్రిక గొర్రెపాటి ఆర్ట్ డైరెక్టర్. గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి.
అన్ లిమిటెడ్ ఎంటర్ టైన్మెంట్ తో వేసవి విందును అందించేలా ట్రైలర్ హామీ ఇవ్వడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. #సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సీరియస్, ఎమోషనల్ లవ్ స్టోరీగా తీసిన తండేల్ చాలా అద్భుతమైన విజయం సాధించింది. ఆ సినిమాకి విజయాన్ని అందించిన అందరికీ ధన్యవాదాలు. ఆ సినిమా జరుగుతున్నప్పుడే



సరదాగా నవ్వుకునే ఒక కథ చేయాలని విద్యాకి చెప్పాను. అప్పుడు భాను రియాజ్ 'సింగిల్' కథని తీసుకొచ్చారు. డైరెక్టర్ కార్తీక్ గారు ఈ కథ చెప్తున్నా రెండు గంటల పాటు నేను కిందపడి పగలబడి నవ్వుతూనే ఉన్నాను. అంతా అద్భుతంగా చెప్పారు. ఈ సినిమాలో శ్రీ విష్ణు వెన్నెల కిషోర్ కనిపించినప్పుడు నవ్వులు మామూలుగా ఉండవు. ఈ సినిమా సమ్మర్ కే రిలీజ్ చేద్దామని అనుకున్నాం. ఇది సమ్మర్ కి యాప్ట్ అయ్యే సినిమా. ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా థియేటర్స్ లో ఎంజాయ్ చేసే సినిమా. మే9న అందరూ సినిమాని చాలా బాగా ఎంజాయ్ చేస్తారు. విశాల్ చంద్రశేఖర్ గారు చాలా తక్కువ సినిమాలు మ్యూజిక్ చేస్తారు. ఆయన ఈ సినిమాని ఒప్పుకొని చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాని చాలా అద్భుతంగా కనపడేలా చేసిన డిఓపి వేల రాజ్ గారికి థాంక్యూ. ట్రైలర్లు కాక్రోచ్ థియరీ వినిపించింది. దానికి ఎవరు కూడా అపార్థం చేసుకోకూడదు. అటామిక్ బాంబు పేలిన కూడా బ్రతకగలిగే రెజిలియన్స్ ఉన్న జీవి కాక్రోచ్.ఆ రెజిలియన్స్ క్వాలిటీ గురించి చెప్పడానికే అలా డైలాగ్ వాడడం జరిగింది కానీ దాన్ని అపార్థం చేసుకోకూడదని కోరుతున్నాను. భాను నందు ఈ సినిమాకి చాలా అద్భుతమైన డైలాగులు రాశారు. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. సమ్మర్ లో ఈ సినిమా ఆడియన్స్ అందరినీ చాలా కూల్ గా ఉంచుతుంది'అన్నారు.

హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ.. అందరికీ గుడ్ ఈవెనింగ్. ఇంటిల్లపాది కడుపుబ్బ నవ్వించాలనే ప్రయత్నంతో ఈ సినిమా చేయడం జరిగింది. వెన్నెల కిషోర్ గారు కేతిక ఇవాన .. ఇలా మంచి టీమ్ అంతా జాయిన్ అయిన తర్వాత ఇరగబడి నవ్వించాలనే ఉద్దేశం కాస్త కసిగా నవ్వించాలనంతగా తోడయ్యారు. మే 9 నెల సినిమా రిలీజ్ అవుతుంది. సినిమా స్క్రీన్ ప్లే, స్టోరీ చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. తప్పకుండా థియేటర్స్ లో చూడండి. హ్యాపీగా నవ్వుకుంటారు పిచ్చిపిచ్చిగా ఎంజాయ్ చేస్తారు'అన్నారు

ప్రొడ్యూసర్ బన్నీ వాసు మాట్లాడుతూ.. ఆడియన్స్ ని నవ్వించాలనే ఉద్దేశంతో గీతా ఆర్ట్స్ లో సినిమా చేస్తే ఎప్పుడూ ఫెయిల్ అవ్వలేదు. ఈ సినిమా చాలా ఎంటర్టైన్ చేస్తుంది. మొన్న సినిమా చూశాను. ఒకటి మాత్రం గ్యారెంటీ ఈ సినిమా చూసి బయటికి వెళ్ళినప్పుడు మీ బుగ్గలు, మీ స్టమక్ మజల్స్ పెయిన్ తో బయటికి వెళ్తారు. అంతలా నవ్విస్తుంది సినిమా . నవ్వించడమే టార్గెట్ గా పెట్టుకుని తీసిన సినిమా ఇది. మే 9 హ్యాపీగా ఎంజాయ్ చేయండి. ఈ సినిమాతో గీత ఆర్ట్స్ కి ఒక కొత్త జనరేషన్ స్టార్ట్ అయింది. మీ అందరి సపోర్టు కావాలి. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్'అన్నారు

ప్రొడ్యూసర్ విద్య మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. థాంక్యూ మామ ఫర్ ట్రస్టింగ్ మీ ఇన్ థిస్ ప్రాజెక్ట్. థాంక్యూ వాసు. ఇది చాలా ఫన్ ప్రాజెక్ట్. విష్ణుగారు, కిషోర్ కేతిక ఇవాన చాలా సపోర్ట్ చేశారు. ట్రైలర్లు కంటే థియేటర్స్ లో ఇంకా ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాకు పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు

హీరోయిన్ కేతిక శర్మ మాట్లాడుతూ అందరికీ నమస్కారం. గీత ఆర్ట్స్ లో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన అరవింద్ గారికి థాంక్ యూ. విష్ణు గారు వెన్నెల కిషోర్ గారి కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుంది. ఆడియన్స్ పడి పడి నవ్వుతారు. విశాల్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు ఈవాన కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. మే 9న థియేటర్స్ లో కలుద్దాం'అన్నారు

హీరోయిన్ ఇవాన మాట్లాడుతూ.. మీ అందరినీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. మా నిర్మాతలు విద్య గారు భాను గారు రియాజ్ గారు అరవింద్ గారికి థాంక్యూ సో మచ్. ఈ సినిమా ఫన్ రైడ్. చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా చేశాను. డైరెక్టర్ కార్తీక్ గారికి థాంక్యూ శ్రీ విష్ణు గారితో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. తప్పకుండా థియేటర్లో చూసి సినిమా ని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు

యాక్టర్ వెన్నెల కిషోర్ మాట్లాడుతూ.. డైరెక్టర్ కార్తీక్ రాజు గారికి థాంక్యూ. ఆయన అన్ని సినిమాల్లో నన్ను పెట్టుకుంటారు. ఆయన నెక్స్ట్ సినిమాలో కూడా రోల్ ఉందని చెప్పారు. విద్యా గారు భాను గారు రియాజ్ గారు చాలా అద్భుతంగా చూసుకున్నారు. శ్రీ విష్ణు గారికి థాంక్యూ అల్లు అరవింద్ గారిని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఈ నగరానికి ఏమైంది ఆరెంజ్ లాంటి సినిమాలు కి కల్ట్ ఫాలోయింగ్ ఉంటుంది అలాంటి కల్ట్ ఫాలోయింగ్ హీరోయిన్ కేతికే శర్మ గారు. ఆమె ఫ్యాన్స్ లో నేను ఒకడిని( నవ్వుతూ ఇవానతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. అందరికీ థాంక్యు'అన్నారు.

డైరెక్టర్ కార్తీక్ రాజు మాట్లాడుతూ .. అందరికీ నమస్కారం. అల్లు అరవింద్ గారితో కలిసి వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. మా నిర్మాతలకి ధన్యవాదాలు. శ్రీ విష్ణు గారితో కలిసి పనిచేయడం ఒక ప్రౌడ్ మూమెంట్. ఈ సినిమాకు పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ సినిమాల్లో పార్ట్ అవడం చాలా ఆనందంగా ఉంది. గీత ఆర్ట్స్ వెరీ ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్. వారితో అసోసియేట్ కావడం వెరీ హ్యాపీ. ఇది వెరీ లైట్ హార్టెడ్ ఫిలిం. మ్యూజిక్ కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అల్లు అరవింద్ గారికి విద్యా గారికి ధన్యవాదాలు డైరెక్టర్ కార్తీక్ రాజు గారికి థాంక్యూ.

ప్రొడ్యూసర్ భాను మాట్లాడుతూ.. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. సినిమా చాలా మంచి ఎంటర్టైనర్. శ్రీ విష్ణు గారి స్టైల్లో ఎక్స్ట్రార్డినరీ కామెడీ. నిప్పుకి ఉప్పు తోడు అయినట్టు వెన్నెల కిషోర్ గారు కూడా కామెడీ చాలా బాగా యాడ్ చేశారు. అందరూ థియేటర్స్ కి వచ్చి మే 9న సినిమా చూడాలని కోరుకుంటున్నాను'అన్నారు.

## పహల్గాం ఉగ్రదాడి ఎంతో బాధించింది, కాశ్మీర్ షూటింగ్ జ్ఞాపకాలు షేర్ చేసుకున్న హీరోయిన్ నభా నటేష్

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి తన మనసుకు ఎంతో బాధ కలిగించిందని చెప్పింది హీరోయిన్ నభా నటేష్. ఉగ్రదాడులు హేయమైన చర్య అని దేశమంతా బాధితులకు సంఘీభావంగా ఉంటామని నభా పేర్కొంది. అందమైన పహల్గాంలో తాను షూటింగ్ చేశానని, అందమైన అహ్లాదకరమైన ప్రదేశమని నభా నటేష్ తెలిపింది. పహల్గాంలో షూటింగ్ చేసిన జ్ఞాపకాలను ఆమె షేర్ చేసుకుంది.నభా నటేష్ స్పందిస్తూ – పహల్గాం బ్యూటిఫుల్ ప్లేస్. అక్కడ నేను నటించిన డార్లింగ్ మూవీ షూటింగ్ చేశాం. చుట్టూ 5 కిలోమీటర్ల మేర అందమైన లొకేషన్స్ లో చిత్రీకరణ జరిపాం. భూతల స్వర్గమైన పహల్గాంలో ఉగ్రదాడి జరపడం హేయమైన చర్య. బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఇలాంటి దాడులు జరిగాక ఫిలింమేకర్స్ పహల్గాం వెళ్లాలంటే ఆలోచిస్తారు. స్థానిక ప్రజలు చాలా మంచివారు, మా టీమ్ కు స్నేహితులుగా మారిపోయారు. పహల్గాం దాడి ఘటన గురించి వినగానే నాకు అక్కడ షూటింగ్ చేసిన రోజులన్నీ కళ్లముందు తిరిగాయి. అని చెప్పింది.



## షూటింగ్ పూర్తి చేసుకున్న "దీక్ష"

ఆర్ కె ఫిలిమ్స్ , సిగ్గ క్రియేషన్స్ బ్యానర్లో డా. ప్రతాని రామకృష్ణ గౌడ్, పి. అశోకుమార్ నిర్మాతలుగా, ఆర్ కె గౌడ్ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్ గా ఆక్స ఖాన్, తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం"దీక్ష". లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ నేటితో హైదరాబాద్ లో పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్ ను ఇతివృత్తంగా తీసుకుని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాము. చాలా అందమైన లొకేషన్స్ లో, చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగా వచ్చాయి. మా బ్యానర్ కు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుంది. లవ్ యాక్షన్ తో పాటు మైథలాజికల్ ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. మా చిత్రం ద్వారా హీరో కిరణ్ కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్ లో, తనదైన శైలిలో డాన్స్ ఆదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్



అద్భుతమైన 5 పాటలు అందించారు. మధుప్రియ తదితర ముఖ్య గాయనీ గాయకులు తమ స్వరాన్ని అందించారు. ఆర్ ఆర్ ఈ చిత్రానికి హైలైట్ గా నిలుస్తుంది. ఈ చిత్రం లో 5ఫైట్స్ ఉన్నాయి. రోహిత్ శర్మను విలన్ క్యారెక్టర్ తో ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. దీక్ష చిత్రం మా బ్యానర్ కు సూపర్ హిట్ అందించే చిత్రం అవుతుంది. త్వరలోనే ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో మే నెలలో రిలీజ్ చెయ్యడానికి ప్లాన్ చేస్తున్నాము అన్నారు. నటి ఆక్సఖాన్ మాట్లాడుతూ.. దీక్ష సినిమా నా కెరీర్ ను మలుపు తిప్పే చిత్రం అవుతుంది. అంత బాగా వచ్చింది మూవీ. నా తోటి నటీనటులందరూ బాగా నటించారు. ఆర్కే ఫిలిమ్స్ బ్యానర్ లో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. మా చిత్రాన్ని ప్రేక్షకులందరు చూసి విజయవంతం చెయ్యాలని కోరుతున్నాను అన్నారు. నటి తులసి మాట్లాడుతూ దీక్ష సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. అవకాశం ఇచ్చిన దర్శకులు ఆర్కే గౌడ్ గారికి కృతజ్ఞతలు అన్నారు. నటుడు రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ఆర్ కె గౌడ్ గారు దీక్ష మూవీ లో విలన్ రోల్ ఇచ్చారు. చాలా అద్భుతంగా వచ్చింది మూవీ. శీర్వదించవలసిందిగా కోరుతున్నాను అన్నారు.

## విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, పూరి కనెక్ట్స్ అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఎలక్ట్రిఫైయింగ్ క్యారెక్టర్ లో శాండల్‌వుడ్ డైనమో విజయ్ కుమార్


డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ తో ఇండియన్ సినిమాని మరోసారి షేక్ చేయడానికి సిద్ధంగా వున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్ , చార్మీ కౌర్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టబు కీలక పాత్ర పోషించనుంది.

ఎక్సయిట్మెంట్ ని మరింత పెంచుతూ, శాండల్‌వుడ్ డైనమో విజయ్ కుమార్ ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రని పోషించడానికి ప్రాజెక్ట్ లోకి వచ్చారు. మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, హై-ఆక్టేన్ పెర్ఫార్మెన్స్‌లతో అదగొట్టే విజయ్ కుమార్ బ్లాక్ బస్టర్ వీరసింహారెడ్డి తర్వాత చేస్తున్న రెండో తెలుగు సినిమా ఇది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్ లో చూడబోతున్నారు ఆడియన్స్. ఈ ప్రాజెక్ట్ తో తెలుగు సినిమాకి స్ట్రాంగ్ కం బ్యాక్ ఇస్తున్న టబు కథలో చాలా కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. ఇప్పుడు, విజయ్ కుమార్ ప్రాజెక్ట్ లోకి రావడంతో ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాధ్ పవర్ ఫుల్ కథ ని రాశారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం హిందీ భాషలలో విడుదల కానుంది.ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభమవుతుందిv




## 'కిష్కింధపురి' టెర్రిఫిక్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్, ఈ మాన్సూన్ లో థియేటర్లలో రిలీజ్

యాక్షన్ హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'కిష్కింధపురి'. రీసెంట్ గా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సంచలనం సృష్టించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై డైనమిక్, ప్యాషినేట్ సాహు గారపాటి నిర్మిస్తున్నారు, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న కిష్కింధపురి ఒక యూనిక్ ప్రపంచంలో సెట్ చేయబడింది, అద్భుతమైన హర్రర్-మిస్టరీ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది.ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్ ఇప్పుడు విడుదలైంది. బెల్లంకొండ శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఒక హాంటెడ్ హౌస్ లోకి వెళ్ళడంతో కథ మొదలౌతోంది. "కొన్ని తలుపులు తెరవడానికి వీలు లేదు" అని టీజర్ సూచిస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్ "అహం మృత్యువు"అనే డైలాగ్ ని ఇంటెన్స్ గా చెప్పే టెర్రిఫిక్ మూమెంట్ లో ట్రైలర్ ముగుస్తుంది. ఫస్ట్ గ్లింప్స్ స్పైన్ చిల్లింగ్ ప్రివ్యూను అందిస్తుంది. ఈ మాన్సూన్ లో ఈ చిత్రం థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ ప్రకటించారు. బెల్లంకొండ శ్రీనివాస్ "అహం మృత్యువు" అని ప్రకటించే ఒక అద్భుతమైన మూమెంట్ లో పవర్ ఫుల్ ఇంపాక్ట్ చూపించారు. ఇది వెన్నులో వణుకుపుట్టించి. ఈ గ్లింప్స్ టెక్నికల్ గా విజువల్ వండర్ గా ఉంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి గ్రిప్పింగ్ కథనం, చిన్మయ్ సలాస్కర్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, సామ్ CS హంటింగ్ స్కోర్‌తో అదిరిపోయింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మాణ విలువలు గ్రాండ్‌గా ఉన్నాయి, అతీంద్రియ అంశాల డెప్త్ ని ప్రెజెంట్ చేసే VFX వర్క్ టాప్ క్యాలిటీతో ఆకట్టుకుంది. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైన్‌ను మనీషా ఎ దత్ నిర్వహిస్తున్నారు, డి. శివ కామేష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. నిరంజన్ దేవరమానే ఎడిటర్. ఈ ప్రాజెక్ట్ క్రియేటివ్ హెడ్ జి. కనిష్క, సహ రచయిత దరాహాస్ పాలకొల్లు, స్క్రిప్ట్ అసోసియేట్ కె బాల గణేష్.



## ఉలగనాయకన్ కమల్ హసన్ లాంచ్ చేసిన నవీన్ చంద్ర, లోకేశ్ అజ్ల్స్, అజ్మల్ ఖాన్, రేయా హరి, ఎఆర్ ఎంటర్టైన్మెంట్స్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్' గ్రిప్పింగ్ ట్రైలర్

నవీన్ చంద్ర హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. AR ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్.ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్ పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.ఉలగ నాయకన్ కమల్ హాసన్ ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఒక మ్యాసీవ్ ఫైర్ యాక్సిడెంట్ తో మొదలైన ట్రైలర్ అవుట్ అండ్ అవుట్ థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది.'లాస్ట్ ఇయర్ వైజాగ్ లో వరుసగా ఎనిమిది హత్యలు జరిగాయి. సీరియల్ కిల్లింగ్స్' అనే ఇంటెన్స్ డైలాగ్ తో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నవీన్ చంద్ర ఆ కేసుని పరిశోధించిన తీరు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. 'సైకో కిల్లర్ విత్ అన్ బిలివబుల్ ఐక్యూ'అనే డైలాగ్ సైకో కిల్లర్ క్యారెక్టర్ చుట్టూ సస్పెన్ ని మరింతగా పెంచింది. నవీన్ చంద్ర ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్, సీరియల్ కిల్లింగ్ బ్యాగ్ డ్రాప్, డైరెక్టర్ లోకేశ్ అజ్ల్స్ గ్రిప్పింగ్ టేకింగ్ ట్రైలర్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళాయి. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు ట్రైలర్ లో కీలక పాత్రలలో ఆకట్టుకున్నారు.డి. ఇమ్మాన్ బీజీఎం , కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీ టాప్ క్లాస్ లో వున్నాయి. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటింగ్ రేసీగా వుంది.రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. ట్రైలర్ ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ పై అంచనాలని మరింతగా పెంచింది. మే 16న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.





## రౌడీ వేర్ లో స్టైలిష్ లుక్స్ తో ఆకట్టుకుంటున్న స్టార్ హీరో సూర్య

హీరో విజయ్ దేవరకొండ ప్యాషన్ బ్రాండ్ రౌడీ వేర్ సామాన్యుల నుంచి స్టార్ హీరోల దాకా అందరికీ ఫేవరేట్ క్లాత్ బ్రాండ్ గా మారుతోంది. స్టార్ హీరో సూర్య రౌడీ వేర్ పోలో టీ షర్ట్స్ లు ధరించి స్టైలిష్ లుక్స్ తో ఆకట్టుకుంటున్నారు. రౌడీ వేర్ టీ షర్ట్స్ తో సూర్య తన కొత్త సినిమా రెట్రో ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సూర్య, విజయ్ దేవరకొండ మధ్య మంచి అనుబంధం ఉంది. ఇటీవల రెట్రో ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ పాల్గొని మూవీ సూపర్ హిట్ కావాలని విష్ చేశారు. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన రెట్రో మూవీ మే 1న థియేటర్స్ లోకి రాబోతోంది. సితార డిస్ట్రిబ్యూషన్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756